ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 1 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 41 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వారి కుయుక్తుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం: రాహుల్



## కేంద్రం నుంచి బండి సంజయ్
# తెచ్చిందేమీ లేదు..

ఏపీకి మట్టి, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారు.. మోదీపై రేవంత్ ఫైర్

హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారు

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోంది

రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోంది






**జమ్మికుంట, ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈ అయిదేండ్ల కాలంలో జిల్లాకు తెచ్చిందేమీ లేదని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. జమ్మికుంటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ తీరుపై విమర్శలు చేశారు. కాగా, కరీంనగర్ ప్రజలపై సీఎం రేవంత్ ప్రశంసల వర్షం కురిపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జమ్మికుంటలో జనజాతర పేరిట నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా చైతన్యవంతమైందని.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో కరీంనగర్ ప్రజలు కీలక భూమిక పోషించారని కొనియాడారు. ఉద్యమ సమయంలో కరీంనగర్ ప్రజలు కేసీఆర్‌కు అండగా ఉన్నా.. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆయన ఈ జిల్లాను పట్టించుకోవలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సెమీ ఫైనల్ అని.. ఈ సెమీస్‌లో కేసీఆర్‌ను చిత్తుచిత్తుగా ఓడించినట్టు చెప్పారు.. ఇప్పుడు ఫైనల్స్‌లో ప్రధాని మోదీని ఓడించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సీఎం రేవంత్ అన్నారు. కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఈ ఐదేళ్లలో కేంద్రం నుండి తెలంగాణకు తెచ్చిందేమి లేదని మండిపడ్డారు .కరీంగర్ బీజేపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

ఏపీకి మట్టి, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారు.. మోదీపై రేవంత్ ఫైర్

హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారు

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు చేస్తోంది

రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోంది

ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక కర్నాటకకు చెంబు, ఆంధ్రప్రదేశ్‌కు మట్టి, చెంబు నీళ్లు, తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చారని సీఎం రేవంత్ విమర్శించారు.

## ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని కూడా
# ముంచే పనిలో ఉంది




**కొత్తగూడెం, ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగూడెం జిల్లాలో గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ గుర్తుచేశారు. పోడు పట్టాలతోపాటు రైతుబంధు, రైతు బీమా సౌకర్యాలు కల్పించామని, కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములకు రైతుబంధు ఇవ్వడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం రోడ్ షోలో కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇప్పుడు సింగరేణిని కూడా ముంచే పనిలో ఉన్నదని మండిపడ్డారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని గిరిజనులకు పోడు పట్టాలు అందజేసినం. అందులో కొత్తగూడెం జిల్లాకే అతి ఎక్కువ పోడు పట్టాలు ఇచ్చినం. ఈ జిల్లాలో 1.55 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు వచ్చినయ్. పోడు పట్టాలు ఇవ్వడంతోపాటు వెంటనే రైతుబంధు ఏసినం. రైతు బీమా కల్పించినం. ఇయ్యాల గిరిజన రైతులకు రైతుబంధు వచ్చిందా..? పోడు భూములకు రైతుబంధు వచ్చిందా..?' అని రోడ్ షోకు వచ్చిన జనాన్ని కేసీఆర్ ప్రశ్నించారు. వాళ్లు రైతుబంధు రాలేదని చెప్పడంతో 'మరె పోరాటం చేద్దామా..?' అన్నారు. అందరూ 'చేద్దాం.. చేద్దాం..' అనడంతో 'అయితే మీరందరూ సిద్ధంగా ఉండండి' అని చెప్పారు.

'సింగరేణి బిడ్డలకు కూడా బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి లాభాలు చేకూర్చినమో మీకు తెలుసు. ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని కూడా ముంచే పనిలో ఉన్నది. మీ అందరికీ తెలుసు ఈ ముఖ్యమంత్రి ఛోటేభాయ్, నరేంద్రమోదీ బడేభాయ్. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మనకు సింగరేణి బొగ్గు ఉండంగ గూడా ఇదే నరేంద్రమోదీ.. 'మీరు అదానీ ఆస్ట్రేలియా నుంచి తెచ్చే బొగ్గును దిగుమతి చేసుకోవాలని చెప్పిండు. మాకే సింగరేణి ఉంది. మా బొగ్గు మాకుంది. మీ ఆస్ట్రేలియా బొగ్గు మాకెందుకు అన్న. ఒక్క టన్ను కూడా కొనం అని ఖరాఖండిగా చెప్పిన. ఇవన్నీ మీరు ఆలోచించాలె' అని కేసీఆర్ సూచించారు.

## ఓటుకు నోటు కేసు బదిలీ'పై
# ఎల్లుండి విచారణ!



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్):**

ఓటుకు నోటు కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు మార్చాలని గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ జరుగనున్నది. సుప్రీంకోర్టు ఆదేశించినా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వంగానీ, సీఎం రేవంత్‌రెడ్డిగానీ స్పందించకపోవడంతో మరోసారి ధర్మాసనాన్ని ఆశ్రయించగా.. విచారణకు స్వీకరించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డి ఏ-1 నిందితుడిగా ఉన్నారని, ప్రస్తుతం ఆయన సీఎం పదవిలో ఉన్నందున కేసు విచారణ సరిగా సాగే అవకాశం లేదని మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణను మధ్యప్రదేశ్ కోర్టుకు బదిలీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై ఈ ఏడాది ఫిబ్రవరిలో విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఆరు వారాలు దాటినా ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి నుంచి సమాధానం రాలేదు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై విచారణ జరపాలని పిటిషనర్లు మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. శుక్రవారం(మే3న) విచారణ చేపడుతామని పేర్కొన్నది.

# పదోతరగతిలో పెరిగిన ఉత్తీర్ణత

93.23% ఉత్తీర్ణతతో చాటిన సత్తా

మొత్తం 91.31శాతం పాస్

నిరుడుతో పోల్చితే పెరిగిన ఉత్తీర్ణత

బాలుర ఉత్తీర్ణత 89.42శాతమే

ఈ ఏడాది పెరిగిన 10 జీపీఏలు

జిల్లాల్లో నిర్మల్ టాప్, వికారాబాద్ లాస్ట్



**హైదరాబాద్, ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్):**

పదోతరగతి ఫలితాల్లో బాలికలు సత్తాచాటారు. 93.23% ఉత్తీర్ణతతో పైచేయి సాధించారు. ఎప్పటిలాగే తమదే తిరుగులేని ఆధిపత్యమని నిరూపించుకొన్నారు. పదోతరగతి వార్షిక పరీక్షల ఫలితాలను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం మంగళవారం హైదరాబాద్‌లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విడుదల చేశారు.

ఈ ఏడాది మొత్తం రాష్ట్రంలో 91.31% ఉత్తీర్ణత నమోదైంది. బాలురు 89.42% ఉత్తీర్ణత సాధించారు. దీనిని నిరుడితో పోల్చితే

# 10 మంది నక్సల్స్ మృతి

ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఈ ఏడాది బస్తర్ రీజియన్‌లో 91 మంది మావోయిస్టులు మరణం



# రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్స్

దానితోనే ఢిల్లీకి కప్పం కడుతున్న తెలంగాణ కాంగ్రెస్

రుణమాఫీ చెయ్యలె.. వడ్లకు 500 బోనస్ ఇయ్యలె

దేశంలో మళ్లీ పాత రోజులు తేవాలని కాంగ్రెస్ కుట్ర

లింగాయత్, మరాఠా ప్రజల డిమాండ్‌ను కాదని, రాత్రికి రాత్రే ముస్లింలను ఓబీసీల్లో చేర్చిందే కాంగ్రెస్

ఫేక్ వీడియోలు తయారుచేసి ప్రజాస్వామ్యాన్ని సీఎం అవమానించిండు: అల్లాదుర్గం సభలో మోదీ

**మెదక్, ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్):**

తెలంగాణలో కాంగ్రెస్ డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నదని, దాంతో ఢిల్లీకి కప్పం కడుతున్నారని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. డబుల్ ఆర్ ట్యాక్స్‌పై ఆలోచించకుంటే ఐదేండ్లలో ఆగమవుతారని హెచ్చరించారు. 'మీరు జీవితాంతం సంపాదించుకున్న ఆస్తులపై కాంగ్రెస్ కన్నేసింది.



# రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్

మీ సంపాదన మీ పిల్లలకు కాకుండా చేసేందుకు, మీ సంపదలో 55% లాక్కున్నేందుకు కుట్ర చేస్తున్నది ' అని ఆరోపించారు. ప్రధాని మోదీ మంగళవారం మెదక్ జిల్లా అల్లాదుర్గంలోని చిల్వేర్ వద్ద నిర్వహించిన మెదక్, జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల ఎన్నికల జనసభకు హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అబద్ధాలు, అవినీతి, మాఫియా, ఓటుబ్యాంక్ రాజకీయాలు, కుటుంబపాలన అనే పం చసూత్రాలతో పాలన సాగిస్తున్నదని దుయ్యబట్టారు.

వంద రోజుల్లో రూ.2 లక్షల పంట రుణమాఫీ చేస్తామని చేయలేదని, ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి మోసం చేసిందని ఆరోపించారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం హైదరాబాద్‌లో శ్రీరామనవమి ఉత్సవాలపై ఆంక్షలు విధించిందని ధ్వజమెత్తారు. ఉమ్మడి ఏపీలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేసి ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చిందని ఆరోపించారు.

ఈ ప్రాంతంలో ఉన్న లింగాయత్, మరాఠీలు బీసీలో చేర్చాలని డిమాండ్ చేస్తుంటే, కాంగ్రెస్ పార్టీ వారిని ఓబీసీలో కూడా చేర్చలేదని, ముస్లింలను మాత్రం రాత్రికిరాత్రే బీసీల్లో చేర్చిందని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమానించిందే యువరాజు (రాహుల్‌గాంధీ) ముత్తాత, నాన్నమ్మేనని విమర్శించారు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే, మీడియా ముందు ఆ ప్రతులను యువరాజు చించేశారని గుర్తుచేశారు.

రాజ్యాంగం మాకు ధర్మగ్రంథం

తమ ప్రభుత్వానికి రాజ్యాంగం ధర్మగ్రంథమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రాజ్యాంగంపై తమకు ఉన్న గౌరవాన్ని శంఖించాల్సిన అవసరం లేదని, తాను బతికున్నంత కాలం రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని చెప్పుకొచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీయే గౌరవించదని ఎదురుదాడికి దిగారు.

మూడోసారి పాలనలో రాజ్యాంగం 75 ఏండ్లు పూర్తి చేసుకుంటుందని, దేశంలోని ప్రతి గల్లీలో వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి ఎలా తూట్లు పొడిచిందో ప్రజలకు వివరిస్తామని చెప్పారు. రాజ్యాంగ పదవిలో ఉన్న ముఖ్యమంత్రి ఫేక్ వీడియోలు తయారు చేయాల్సిన పనేనా? అం టూ రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు.

అవినీతి కేసుల్లో ఒకరికొకరు కాపాడుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మెదక్, జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థులు రఘునందన్‌రావు, బీబీ పాటిల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 19 జిల్లాలు రద్దు?

## లోక్‌సభ నియోజకవర్గాల వారీగానే కొత్త జిల్లాలు
## ఒక చానల్ ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ ప్రకటన
## అదే జరిగితే తెలంగాణలో ఉండేవి 17 జిల్లాలే

హైదరాబాద్, ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్):

స్వరాష్ట్రం సిద్ధించిన తరువాత ఏర్పాటైన కొత్త జిల్లాలు రద్దు కానున్నాయా? కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గాల ఆధారంగా జిల్లాలను ఏర్పాటు చేయబోతున్నదా? రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామంటున్న రేవంత్‌రెడ్డి సర్కార్ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులను తుడిచి వేసేందుకు కంకణం కట్టుకున్నదా? అంటే అవుననే సమాధానం వస్తున్నది.

ఇటీవల పలు సందర్భాల్లో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు జిల్లాల రద్దు అంశాన్ని బలపరుస్తున్నాయి. తాజాగా ఒక న్యూస్ చానల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఇంటర్వ్యూలో జిల్లాలను రద్దు చేస్తున్నట్టు సూత్రప్రాయంగా తెలిపారు. ఇది కార్యరూపం దాల్చితే రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాల్లో 19 జిల్లాలు రద్దు కానున్నట్టు తెలిసింది. ప్రతి ఉమ్మడి జిల్లాలో ఒకటి లేదా రెం డు చొప్పున జిల్లాలు రద్దయ్యే అవకాశం ఉన్నట్టు సమాచారం. జి ల్లాల రద్దుతో ప్రజలు మళ్లీ మునుపటి కష్టాలు తప్పవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాల పునర్వ్యవస్థీకరణకు జ్యుడీషియల్ కమిషన్

జిల్లాల రద్దు, పునర్వ్యవస్థీకరణపై సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే కార్యాచరణ మొదలుపెట్టారు. దీనిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటుచేయనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గానికి ఒకటి చొప్పున జిల్లాలను ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఏకపక్షంగా ఏర్పాటు చేస్తే విమర్శలు వచ్చే అవకాశం ఉండటంతో జ్యుడీషియల్ కమిషన్ పేరుతో డ్రామాకు తెరతీసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లాల రద్దుతో రాష్ట్రాభివృద్ధికి విఘాతం

కొత్త జిల్లాలను రద్దు చేస్తే ప్రజలకు మునుపటి కష్టాలు మళ్లీ వస్తాయనే ఆందోళన ప్రజల్లో నెలకొన్నది. దీంతోపాటు రాష్ట్ర అభివృద్ధిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నాడు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడంతో ఆయా జిల్లాల్లో పట్టణాలు అభివృద్ధి చెందాయి. ఉపాధి అవకాశాలు పెరిగాయి. రియల్‌ఎస్టేట్ రంగం కూడా విస్తరించింది.

అప్పుడు కేసీఆర్ సర్కార్ తీసుకున్న నిర్ణయంతో అభివృద్ధి వికేంద్రీకరణ జరిగి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడింది. ప్రతి జిల్లాలో అన్నీ ప్రభుత్వ కార్యాలయాలు ఒకే వద్ద ఉండేలా సమీకృత కలెక్టరేట్లను నిర్మించారు. వాటిల్లో ఉద్యోగులు, ప్రజలకు సకల సౌకర్యాలను కల్పించారు. ఇప్పుడు జిల్లాల రద్దు నిర్ణయంతో కొత్తగా నిర్మించిన కలెక్టరేట్లను ఏం చేస్తారనే ప్రశ్నలు కూడా ఉత్పన్నమవుతున్నాయి.




తుగ్లక్ పాలనలో జిల్లాల కుదింపు: దిలీప్ కొణతం

తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరిగా తయారైందని, రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తున్నదని రాష్ట్ర ఐటీ శాఖ మాజీ డైరెక్టర్ దిలీప్ కొణతం మంగళవారం ట్వీట్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొత్త జిల్లాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజల్లో అలజడి, అల్లకల్లోలం సృష్టిస్తున్నదని పేర్కొన్నారు.

రేవంత్ త్వరలో రద్దు చేస్తారంటూ ప్రచారమవుతున్న జిల్లాల జాబితా

1. ఆసిఫాబాద్, 2. జనగామ, 3. మంచిర్యాల , 4. హన్మకొండ , 5. నిర్మల్, 6. ములుగు, 7. జగిత్యాల,
8. సంగారెడ్డి , 9. సిద్దిపేట , 10. జోగులాంబ గద్వాల, 11. కొత్తగూడెం , 12. కామారెడ్డి , 13. సూర్యాపేట,
14. రంగారెడ్డి , 15. సిరిసిల్ల, 16. భూపాలపల్లి , 17. వికారాబాద్, 18. నారాయణపేట, 19. వనపర్తి

# సీఎం పదవిని దిగజారుస్తున్న రేవంత్

## కాకి వాలొద్దని గద్దల్నే ఎత్కపోతున్నవ్
## బీఆర్ఎస్ నేతల్ని కాంగ్రెస్‌లో ఎందుకు చేర్చుకున్నవ్ ?
## సీఎం పదవిని దిగజారుస్తున్న రేవంత్
## కాంగ్రెస్‌పై కోపంతో బీజేపీకి ఓటెయ్యొద్దు
## బీజేపీతో పొత్తు వద్దన్నందుకే కవిత అరెస్టు
## పంద్రాగస్టు నాటికి రుణమాఫీ చేస్తే రిజైన్
## బీఆర్ఎస్ గెలిస్తేనే రాష్ట్ర ప్రయోజనాలు
## సిద్దిపేట జిల్లా రోడ్‌షోలో హరీశ్

గజ్వేల్, ఏప్రిల్ 30: కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి మాఇంటి మీద వాలితే కార్యకర్తలే కాల్చేస్తారంటున్న రేవంత్‌రెడ్డి గద్దలను ఎత్తుకుపోయింది వాస్తవం కాదా ? మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. ఫేక్‌లు, లీక్‌లతో పాటు తన వ్యవహారశైలితో సీఎం పదవిని రేవంత్‌రెడ్డి దిగజారుస్తున్నాడని, బీఆర్ఎస్ నుంచి రంజిత్‌రెడ్డి, సునీతమహేందర్‌రెడ్డి, కడియం కావ్య, శ్రీహరి, దానం నాగేందర్‌ను తీసుకున్న రేవంత్‌రెడ్డికి మాట్లాడే నైతికత లేదని విమర్శించారు.

మంగళవారం సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్, రాయపోల్, దౌల్తాబాద్ మండల కేంద్రాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తిట్లు తిట్టుడు, లేకుంటే దేవుని మీద ఓట్లు పెడుతూ డ్రామాలు అడుతున్నదని రేవంత్ కాదా అని ప్రశ్నించారు.

ఆరు గ్యారెంటీల ఆశ చూపి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడగొట్టి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌పై కోపంతో బీజేపీకి ఓటేసి ఆగం కావొద్దని ప్రజలకు హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. ఇంటి పార్టీ బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటేనే తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షిస్తారని, ప్రజల పక్షాన గళం విప్పే అవకాశం ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే కల్యాణలక్ష్మి చెక్కులు అటకెక్కాయని, తులం బంగారం కొండెక్కిందని ఎద్దేవా చేశారు.

విభజన హామీలు పట్టని బీజేపీ

జూన్ 2నాటికి తెలంగాణ ఏర్పాటై పదేండ్లు అవుతుందని, నేటికీ విభజన హామీలు నెరవేర్చలేదని తన్నీరు హరీశ్‌రావు అన్నారు. వాటిపై పార్లమెంట్‌లో పోరాడాలంటే బీఆర్ఎస్ ఎంపీలు గెలవాలని అన్నారు. ప్రజల కోసం కొత్త జిల్లాలను కేసీఆర్ ఏర్పాటు చేస్తే అవి తీసేస్తామంటున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని దించేయాలని పిలుపునిచ్చారు. బీజేపీతో పొత్తు పెట్టుకోకపోవడంతోనే కవితను జైల్లో



పెట్టారని మండిపడ్డారు. ఫేక్ వీడియోలు, గ్లోబెల్స్ ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈనెల 13న మీరు వేసే ఓటుతో గుంపు మేస్త్రీ గువ్వ పగలాలని, ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తే తాను రాజీనామాకు సిద్ధమని మరోసారి మాజీ మంత్రి హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. ప్రచారంలో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, నాయకులు రాధాకృష్ణశర్మ, కేశిరెడ్డి నర్సింహ్మారెడ్డి, మాదాసు శ్రీనివాస్, దేవీ రవీందర్, మర్యాక్ కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వారి కుయుక్తుల నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం: రాహుల్

రాజ్యాంగ మార్పులు, రిజర్వేషన్ల వ్యవహారంలో కాషాయ పార్టీ లక్ష్యంగా కాంగ్రెస్ ముఖ్య నేత, ఎంపీ రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భింద్‌లో జరిగిన ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. తాము ఎన్నికల్లో విజయం సాధిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, దాన్ని రద్దు చేస్తామని బీజేపీ నేత, కేంద్ర మంత్రి అమిత్ షా సహా బీజేపీ అగ్రనేతలు స్పష్టంగా చెప్పారని వెల్లడించారు. రాజ్యాంగం దేశంలోని పేద ప్రజల ఆత్మని రాహుల్ పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని ఏ ఒక్కరూ తాకలేరని, ఈ ప్రపంచంలో ఏ శక్తీ దాన్ని మార్చలేదని కానీ బీజేపీ నేతలు మాత్రం కలలు కంటున్నారని రాహుల్ వ్యాఖ్యానించారు. బాబా సాహెబ్‌తో పాటు బ్రిటిషర్లతో పోరాడిన వ్యక్తులు ప్రజల గొంతుకగా రాజ్యాంగాన్ని తయారు చేశారని గుర్తుచేశారు. రాజ్యాంగాన్ని చెరిపేయడాన్ని రైతులు, కార్మికులు సహించరని దాన్ని తాము కాపాడితీరుతామని స్పష్టం చేశారు. కాగా, మోదీ ప్రభుత్వం మూడోసారి అధికార పగ్గాలు చేపడితే బీజేపీ దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ సహా విపక్షాలు కాషాయ పార్టీపై ఆరోపణలు చేస్తున్నాయి.

..అయితే రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ సహా బీజేపీ అగ్రనేతలు పదేపదే చెబుతున్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని రిజర్వేషన్లను రద్దు చేయాలని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కోరుకున్నా అది సాధ్యం కాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కాంగ్రెస్, విపక్ష ఇండియా కూటమి కుట్రలను ఛేదించేందుకే ఎన్డీయే కూటమికి 400కుపైగా సీట్లు కట్టబెట్టాలని ప్రజలను కోరుతున్నామని ప్రధాని చెబుతున్నారు.

# పదోతరగతిలో పెరిగిన ఉత్తీర్ణత

5శాతం ఉత్తీర్ణత పెరిగింది. గత ఏడాది 86.60% విద్యార్థులు పాస్ కాగా, ఈ ఏడాది 91.31% నమోదైంది. విద్యార్థుల ఉత్తీర్ణతను జిల్లాల వారీగా తీసుకొంటే నిర్మల్ జిల్లా మొదటిస్థానంలో నిలువగా, వికారాబాద్ జిల్లా చివరిస్థానానికి పరిమితమైంది.
కార్యక్రమంలో విద్యాశాఖ కమిషన్ శ్రీదేవసేన, సమగ్రశిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ మల్లయ్య భట్టు, అదనపు డైరెక్టర్లు కే లింగయ్య, రమణకుమార్, శ్రీహరి, రాధారెడ్డి, విజయలక్ష్మీ, శ్రీనివాసచారి, ఎస్సెస్సీబోర్డు అధికారులు శ్రీనివాసరావు, విజయభారతి తదితరులు ఉన్నారు.

వీరే కాకుండా మరో 11,606 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 5,772 (49.73శాతం) విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.
విద్యాసంస్థల వారిగా తీసుకొంటే తెలంగాణ గురుకుల పాఠశాలలు 98.71శాతంతో అత్యధిక ఉత్తీర్ణత శాతం నమోదుచేశాయి. బీసీ గురుకులాలు 98.21, సోషల్ వెల్ఫేర్ 98.02, గిరిజన గురుకులాలు 97.16, మైనార్టీ గురుకులాలు 96.82, మాడల్ స్కూళ్లు 95.06 శాతం చొప్పున ఉత్తీర్ణతను నమోదుచేశాయి.
గురుకులాలతో పోల్చితే రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూళ్లు అతి తక్కువ ఉత్తీర్ణతను సాధించారు. ప్రైవేట్ స్కూళ్లు 93.74, కేజీబీవీలు 93.06 ఆశ్రమ పాఠశాలలు 89.64, ఎయిడెడ్ 88.61, జెడ్పీ 86.03, ప్రభుత్వ స్కూళ్లు 80.18శాతం చొప్పున ప్రైవేట్ స్కూళ్ల కన్నా తక్కువ ఉత్తీర్ణతను నమోదుచేశాయి.
ఈ ఏడాది 3,927 బడులు 100శాతం ఉత్తీర్ణతను నమోదుచేశాయి. 6 స్కూళ్లలో సున్నాశాతం ఉత్తీర్ణత నమోదుకాగా, ఇవన్నీ ప్రైవేట్ స్కూళ్లే కావడం విశేషం.
ఏడాది గణితంలో అత్యధికులు ఫెయిలయ్యారు. ఈ సబ్జెక్టులో 96.46శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆ తర్వాత సామాన్యశాస్త్రంలో 96.60, మొదటిభాషలో 97.12, ఇంగ్లిష్‌లో 98.30, సాంఘికశాస్త్రంలో 99.05, ద్వితీయభాషలో 99.87శాతం చొప్పున ఉత్తీర్ణులయ్యారు. మీడియం వారీగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఇంగ్లిష్‌లో 93.74, ఇతర మీడియాల్లో 88.47, ఉర్దూలో 81.50, తెలుగులో 80.71శాతం ఉత్తీర్ణతను సాధించారు.

జూన్ 3 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

పదో తరగతిలో ఫెయిలైన విద్యార్థులకు జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 : 30 గంటల వరకు ఈ పరీక్షలుంటాయి. విద్యార్థులు మే 16లోపు ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించాలి. పరీక్షలకు రెండు రోజుల ముందు వరకు రూ. 50 ఆలస్య రుసుముతో ఫీజు చెల్లించవచ్చు. మార్కుల రీకౌంటింగ్‌కు రూ. 500 ఫీజు, రీ వెరిఫికేషన్‌కు రూ.వెయ్యి ఫీజుగా చెల్లించి మే 15లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

బీసీ గురుకులాల ప్రభంజనం

మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి రికార్డు సృష్టించారు. 98.25% ఉత్తీర్ణత పొంది రాష్ట్ర సగటు కంటే 6.94 ఎకువ ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 261 గురుకుల పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాయగా, 153 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా 391 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి తమ ప్రతిభను చాటారు.

ఈ ఏడాది 17,845 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాయగా, వీరిలో 17,533 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 8,853 మంది బాలికలు, 8,680 మంది బాలురు ఉన్నారు. అత్యుత్తమ మారులు సాధించిన విద్యార్థులను, బోధనా సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

# కేంద్రం నుంచి బండి సంజయ్ తెచ్చిందేమీ లేదు..

తెలంగాణకు ఈ గుడ్డు ఇచ్చినందుకు బీజేపీకి ఓటు వేయాలా? అని ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం భూపాలపల్లిలో జరిగిన జనజాతర సభలో మాట్లాడుతూ%ొ% అమిత్ షాను కేసీఆర్ ఆవహించినట్లున్నారని ఎద్దేవా చేశారు.వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టు రాకుండా ప్రధాని మోదీ అడ్డుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. హామీల గురించి అడిగితే తనపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. రిజర్వేషన్ల రద్దు కోసమే బీజేపీ 400 సీట్లలో గెలిపించాలని అడుగుతోందన్నారు. రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని ఫైర్ అయ్యారు.
సాధారణంగా సీతారాముల కల్యాణం చేసిన తర్వాత అక్షితలు ఇస్తారని, కానీ కల్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షితలు పంచారని రేవంత్ మండిపడ్డారు. రాముడిని బీజేపీ అవమానించిందన్నారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా? అని ప్రశ్నించారు. హిందువులను తాము ఓటు బ్యాంకులాగా ఉపయోగించుకునేది లేదన్నారు.

# 10 మంది నక్సల్స్ మృతి

కొత్తగూడెం క్రైం: ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణ్‌పూర్, కాంకేర్ జిల్లాల సరిహద్దుల్లో మంగళవారం ఉదయం భద్రతా దళాల కాల్పుల్లో 10 మంది మావోయిస్టులు మరణించారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీసులు వెల్లడించారు. గత 15 రోజుల వ్యవధిలో మావోయిస్టులకు ఇది రెండో ఎదురుదెబ్బ. తాజా ఎన్‌కౌంటర్‌కు సంబంధించి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు జిల్లాల సరిహద్దులోని అబూజ్‌మడ్‌లోని టేక్‌మేటా–కాకుర్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందింది. దీంతో నారాయణ్‌పూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్ నేతృత్వంలో జిల్లా రిజర్వు గార్డు(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్టీఎఫ్) దళాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో పెద్దసంఖ్యలో మావోయిస్టులు తారసపడి జవాన్లపైకి కాల్పులు జరిపారు. అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులు ప్రారంభించారు. దీంతో ఇరువర్గాల మధ్య గంటకు పైగానే భీకర పోరు జరిగినట్లు తెలుస్తున్నది. ఘటనా స్థలిలో భారీ ఎత్తున ఆయుధాలు లభించాయి. నాలుగు నెలల వ్యవధిలో బస్తర్ రీజియన్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 91 మంది మావోయిస్టులు మృతిచెందారని అధికారిక వర్గాలు తెలిపాయి. తాజా ఎన్‌కౌంటర్‌పై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ మాట్లాడుతూ నక్సలైట్లు ప్రభుత్వంతో చర్చలకు రావాలని, హింసను వీడాలని కోరారు.

## మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ప్రాంగణ నియామకాలు.






**పెద్దపల్లి ప్రతిదీ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్**

మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో మెడికో ఇంక్ కంపెనీ వారిచే ప్రాంగణ నియామకాలు విజయవంతంగా నిర్వహించారు. మెడికో ఇంక్ వైఫ్ ప్రెసిడెంట్ సచిన్ నాథ్ గారు మాట్లాడుతూ తమ కంపెనీ హైదరాబాద్, చెన్నై మరియు కరీంనగర్ లలో విస్తరించిందని తమ కంపెనీలో చేరే ఉద్యోగులకు మంచి పారితోషికంతో పాటు వివిధ సౌకర్యాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మెడికో ఇంక్ కంపెనీ ఏటీఎల్ అభిలాష్, సీనియర్ అసోసియేట్ ఫర్ హెచ్ఆర్ నవీన్ రెడ్డి మరియు లర్నింగ్ అండ్ డెవలప్మెంట్ మేనేజర్ దీపిక గారు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులు వివిధ దేశాలలో, వివిధ స్థాయిలో మరియు వివిధ ఉద్యోగాలలో రాణించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఎ. నవత గారు మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలలో భాగంగా అత్యధిక సంఖ్యలో తమ విద్యార్థులు ఎంపిక కాబడినందుకు మెడికో ఇంక్ కంపెనీవారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధిస్తూ వివిధ బహుళ జాతి కంపెనీలలో నియామకం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల ఏవో పి. పవన్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కన్నం. వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రఘురాం రెడ్డిని రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం..

**సీపీఎం పార్లమెంట్ నియోజకవర్గ పరిధి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**
**తమ కార్యకర్తలంతా శ్రమిస్తారని వెల్లడి**
**హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి, రాష్ట్ర మంత్రి పొంగులేటి**






**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:ఖమ్మం లోక్ సభ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘు రాం రెడ్డికి రాష్ట్రంలోని అన్ని స్థానల్లోకెళ్లా అత్యధిక మెజారిటీ రావడం ఖాయమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం





అన్నారు. నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో మంగళవారం నిర్వహించిన సీపీఎం పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ కుట్ర పన్నుతోందని మండిపడ్డారు. లోకికవాదాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ కు మద్ధతు పలికినట్లు తెలిపారు. గెలిచాక రఘురాం రెడ్డి ప్రతి కామ్రేడ్ కుటుంబానికి అండగా నిలుస్తారని తమ్మినేని అభయమిచ్చారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. మాట్లాడుతూ..ఇండియా కూటమి సమష్టి లక్ష్యం కోసం కలిసి ముందుకుపోతున్నట్లు తెలిపారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాయకులంతా వేదికపై అభివాదం చేసి జోష్ నింపారు. ఈ కార్యక్రమాల్లో సీపీఎం రాష్ట్ర నాయకులు పో తినేని సుదర్శన్, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మే 1న తల్లాడలో మంత్రులు, ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి హాజరయ్యే సమావేశాన్ని జయప్రదం చేయాలి..

**సత్తుపల్లి నియోజకవర్గం నుంచి 50 వేల మెజార్టీ తీసుకురావాలి..**
**తల్లాడ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్..**





**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)**

మే 1వ తేదీన తల్లాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ఈ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు. మంగళవారం తల్లాడ లో జరిగిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు కాప సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బహిరంగ సభకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి హాజరవుతారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతో పాటు కలిసొచ్చే పార్టీల నాయకులందరినీ కలుపుకొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని 100 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. గ్రూపులకతీతంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గ్రూపేనని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, మారెళ్ళ లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, అన్నెం కోటిరెడ్డి, సిపిఎం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సమోసాలు కాల్చి..ఓట్లు అభ్యర్థించి...

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి వినూత్న ప్రచారం...**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)**

చింతకాని:"అమ్మా..బావున్నారా?. వ్యాపారం ఎలా నడుస్తోంది.. గిట్టుబాటు అవుతోందా.." అంటూ కాంగ్రెస్ లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి నాగులవంచ గ్రామంలో ఓ చిరు వ్యాపారి మహిళ తో ఇలా ముచ్చటించారు. ప్రచారంలో భాగంగా..రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి మంగళవారం సాయంత్రం ఇక్కడ ఆగి..టిఫిన్ సెంటర్ వద్దకు వెళ్లారు. స్వయంగా ఆయనే కడాయిలో సమోసాలు వేసి..కాల్చారు. అక్కడే బజ్జీలు కొని తిన్నారు. మంత్రి పొంగులేటి, రఘు రాం రెడ్డి మాట్లాడుతూ.. హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలని కోరారు.



## కెసిఆర్ నీకు దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి మాట్లాడు...

### డాక్టర్ లోకేష్ యాదవ్

**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)**

ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు కెసిఆర్ ఓయూపై అసత్య ప్రచారాలకు వ్యతిరేకంగా లోకేష్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు నినాదాలు చేశారు ఈ సందర్భంగా డాక్టర్లు లోకేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.... గత పది సంవత్సరాలుగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి ఒక్కరోజు కూడా ఓయూ గురించి మాట్లాడని, ఎటువంటి అభివృద్ధి చేయని కెసిఆర్ ముసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారులి

తెలంగాణలో విద్యా వ్యవస్థని సర్వనాశనం చేసింది కేసీఆర్ అన్నారు. కష్టపడి చదువుకున్న విద్యార్థులును మోసం చేసి ఉద్యోగాల నియామక పేపర్లు అమ్ముకున్న దుర్మార్గుడు కేసీఆర్ అన్నారు. కనీసం ఫీజు రియంబర్స్మెంట్ కూడా ఇవ్వకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులని మోసం చేసింది కేసీఆర్ అన్నారు. 7 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని దోచుకుని సర్వనాశనం చేసింది కేసీఆర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి సర్వశక్తుల కృషి చేస్తున్నారు అన్నారు. ఎంతో బిజీ షెడ్యూల్లో ఎన్నికల ప్రచారంలో ఉన్నా కానీ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు పట్ల ప్రేమతో... సంకల్పంతో స్పందించి విద్యుత్ శాఖ వారితో, జలమండలి వారితో, యూనివర్సిటీ అధికారులతో మాట్లాడి విద్యార్థుల పక్షాన నిలబడి మీకు మేము అండగా ఉంటాము అధైర్య పడుద్దని చెప్పి హాస్టల్స్ బంద్ చేయము ఆహార, నీటి, కరెంటు సమస్యలు రాకుండా ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు అండగా ఉంటామని తెలియపరచిన భట్టి కి ఓయూ విద్యార్థుల పక్షాన డాక్టర్ లోకేష్ యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు.




## శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని ల కళ్యాణానికి హాజరైన మాజీ ఎంపీ బండి సంజయ్ కుమార్




**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్)**

గంభీరావుపేట మండలం,లిగన్నపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవానికి మాజీ ఎంపీ బండి సంజయ్ కుమార్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా గౌడ సంఘ సభ్యులు గ్రామ బిజెపి నాయకులు నాయకుల ఆద్వర్యంలో వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మల్లారెడ్డిపేటలో జరిగిన ఎల్లమ్మ కళ్యాణం ఉత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓయూ జేఏసీ. ప్రచార కార్‌స్టిక్కర్స్ బ్యానర్ ఆవిష్కరించిన...తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)**

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఓయూ జెఏసి- టిఎస్ జేఏసీ విద్యార్థి నేతలు పూసల రమేష్, సాగబోయిన పాపారావు, డాక్టర్ మండ్ల ఆ సమయంలో రవి ఆధ్వర్యంలో మద్దతు తెలిపి ప్రచార కార్ స్టిక్కర్, బ్యానర్ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ మాత రాజకీయాలను, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన కేసీఆర్ ని ప్రజలు ఓడించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులను మోసం చేసిన మోడీ, కేసీఆర్ కు నిరుద్యోగ యువతీ యువకులు ఓట్లు వేయొద్దని, రైతులను మోసం చేసిన బిజెపి, బిఆర్ఎస్ ను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి రాహుల్ గాంధీని ప్రధాని కావాలని కాంక్షిస్తూ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి శ్రీనివాస్, లాలు,విజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.



## 10 జీపీఏ సాధించిన యూనివర్సల్ విద్యార్థిని

**ఎస్ఎస్సి ఫలితాలలో యూనివర్సల్ ముందంజ...**









**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్)**

మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో స్థానిక యూనివర్సల్ విద్యాలయం కు చెందిన బి.హర్షితరెడ్డి 10 కి 10 జి.పి.ఏ సాధించి తల్లాడ మండలంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. జి.నివాస్ 9.8GPA, ఎస్ కె. శాలిహా 9.8, . జెస్వంత్ 9.8, . ఉదయనగ 9.8 GPA సాధిచారు. 9 జిపిఏ కు పైగా 16 మంది విద్యార్థులు సాధించారు.మొత్తం 32 మంది ఉత్తీర్ణులై పాఠశాల కీర్తిని పెంపోందిచారు .ఈ విజయం సాధించడం పట్ల యూనివర్సల్ విద్యాలయం కరస్పాండెంట్ టీ కె. ప్రసన్నన్ ,డైరెక్టర్ టీ కె. మరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, సబ్జెక్టు టీచర్స్ మోహన్, రవి, నగేష్, బీజాన్ రమేష్, మనీషా మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.





# కాంగ్రెస్, బీఆర్ఎస్ వేర్వేరు కాదు..
# ఒకే గూటి పక్షులు: ప్రధాని మోదీ



కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలపై వారసత్వ పన్ను విదిస్తుందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ వేర్వేరు కాదని.. రెండూ ఒకే గూటి పక్షులని, పరస్పరం సహకరించుకుంటున్నాయని అన్నారు. అమిత్ ఫేక్ వీడియోపై కూడా సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మెదక్ జిల్లా అల్లాదుర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ ను కాంగ్రెస్ పార్టీ అవినీతి ఊబిలోకి నెట్టివేసిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి ఏ స్థాయిలో జరిగిందో, ఈ పదేళ్లలో దేశం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలందరూ చూశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట పంచ సూత్రాలతో పాలన చేస్తుందని ఎద్దేవా చేశారు. అవినీతి, అబద్ధాలు, మాఫియా, కుటుంబపాలన, ఓటు బ్యాంకు రాజకీయాలు కాంగ్రెస్ చేస్తుందని ఆరోపించారు. దేశంలో మళ్లీ పాతరోజులు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలపై వారసత్వ పన్ను విధిస్తుందని అన్నారు.

%'కాంగ్రెస్ తెలంగాణలో డబుల్ ఆర్ ట్యాక్స్ తెచ్చింది. వ్యాపారులు, కాంట్రాక్టర్లు దొంగదారిలో డబుల్ ట్యాక్స్ కడుతున్నారు. డబుల్ ఆర్ అంటే ఎవరో మీకు అర్థమై ఉంటుంది. డబుల్ ఆర్ ట్యాక్స్ తో బ్లాక్ మనీ ఢిల్లీకి చేరుతోంది. డబుల్ ఆర్ ట్యాక్స్ ను అడ్డుకోకపోతే సర్వనాశనం తప్పదు. గతంలో బీఆర్ఎస్ రాష్ట్రాన్ని నాశనం చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ అదే పని చేస్తోంది. లిక్కర్ స్కామ్ లో బీఆర్ఎస్ నేతలతో పాటు.. ఢిల్లీలో కాంగ్రెస్ మిత్రపక్ష నేతలున్నారు. వంద రోజుల్లో రుణమాఫీ అని కాంగ్రెస్ మోసం చేసింది. క్వింటాల్ కు రూ.500 బోనస్ అని బోగస్ మాటలు చెప్పారు. బీజేపీ వల్లే మహిళలకు రక్షణ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రజల సంపదకు రక్షణ. అయోధ్యలో రామమందిర నిర్మాణం.. 500 ఏళ్లుగా భారతీయుల స్వప్నం. మీ ఓటు వల్లే రామామందిర నిర్మాణ సాధ్యమైంది. హైదరాబాద్ లో పండుగ జరుపుకోవాలంటే ఎన్నో ఆంక్షలున్నాయి. ఓ వర్గం ఓట్ల కోసమే హైదరాబాద్ లో.. ఆంక్షలు విధించారు' అంటూ మోదీ విమర్శలు చేశారు.

## రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ..
# తస్మాత్ జాగ్రత్త



అక్కన్నపేట, ఏప్రిల్ 30 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని రాష్ట్ర రవాణా అండ్ బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మద్దతుగా భారీ ర్యాలీ అనంతరం కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%ొ% రెండు పర్యాయాలు కేంద్రంలో పాలన సాగించిన బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో కులం పేరుతో ప్రజలను విభజించి రాజ్యాంగానికి తూట్లు పొడిచే దుశ్చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిన బిజెపి సర్కార్ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని మండిపడ్డారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలో తీసుకురావాలని పిలుపునిచ్చారు.

మచ్చలేని స్వార్థపరుడైన వెలిశాల రాజేంద్రరావును పార్లమెంటుకు పంపాలని కోరారు. హుస్నాబాద్ నుండి జనగాం వరకు ఫోర్ లైన్ల రోడ్డు నిర్మాణానికి తనను పార్లమెంటుకు పంపిస్తే తప్పకుండా ఇక్కడి ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తానని పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు తెలిపారు. గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తిచేసి రైతాంగానికి నీళ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుందని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతులు తీసుకొని పనులు సైతం ప్రారంభించబోతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి అభివృద్ధికి నిధులు లేక గల్లాపెట్ట ఖాళీ చేసిన ఘనుడు కేసీఆర్ అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజా పాలన దిశగా రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు చిల్లర మల్లారం మాటలు మానుకోవాలని హెచ్చరించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన కాంగ్రెస్ పార్టీ త్యాగాలను పార్టీలు మర్చిపోయిన ప్రజలు మర్చిపోలేరని గుర్తు చేశారు. భారతదేశ రాజ్యాంగానికి కాంగ్రెస్ పార్టీ మాత్రమే రక్షణ కవచంగా ప్రజలకు అండగా నిలుస్తుందని మంత్రి తెలిపారు.

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అక్కన్నపేట మండలానికి ఎన్ని నిధులతో అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. మతాల పేరుతో ,కులాల పేరుతో, దేవుళ్ళ పేరుతో రాజకీయాలు చేసే బిజెపి పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఘోరంగా ఓడించాలని రాష్ట్ర రవాణా అండ్ బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సింగిల్ విండో అధ్యక్షులు శివయ్య, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, ధరావత్ తిరుపతి నాయక్, ఎండి అక్బర్ పాషా, పొడిశెట్టి వెంకటయ్య, గంగారపు అనిల్ కుమార్ పాంద్రాల దాము, బండి కుమార్, బుర్ర ప్రభాకర్, బద్దం రాజిరెడ్డి, చింతల మల్లారెడ్డి, చింతల బాలరాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఆర్ ట్యాక్స్‌పై నిగ్గు తేల్చండి

### ఛోటాభాయ్‌ని ఎందుకు క్షమిస్తున్నారు బడాభాయ్?
### డబుల్ ఇంజిన్ సర్కార్‌కు సహకరిస్తాడనా?
### మీ ఫెవికాల్ బంధంపై యుద్ధానికి సిద్ధం: కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 30 : తెలంగాణలోని చోటాభాయ్, కేంద్రంలోని బడాభాయ్‌ల వ్యవహారం అనుమానాస్పదంగా ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఎద్దేవా చేశారు. బడాభాయ్‌కి దమ్ముంటే చోటాభాయ్ వసూలు చేస్తున్న 'డబుల్-ఆర్ ట్యాక్స్'పై నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో మంగళవారం ఆయన ఎక్స్ వేదికగా ప్రశ్నలు సంధించారు. 'గౌరవనీయులైన మోదీ గారూ.. చోటాభాయ్ అక్రమంగా డబుల్ ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తుంటే, కేంద్రంలో అధికారంలో ఉన్న మీరేం చేస్తున్నారు? మీ రాజకీయ ప్రత్యర్థులపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారు.

మరి చోటాభాయ్ నిర్వాకాన్ని ఎందుకు క్షమిస్తున్నారు? చోటాభాయ్ అక్రమాలను, డబుల్ ఆర్ ట్యాక్స్ వసూళ్లను చూసీచూడనట్టు వదిలేస్తే, రేపు డబుల్ ఇంజిన్ సరారు ఏర్పాటుకు మీకు సహకరిస్తాడనా?' అని కేటీఆర్ ప్రశ్నించారు. 'తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా బడేభాయ్, ఛోటాభాయ్‌ది ఒకే మాట-ఒకే బాట.

ఒకరు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును బలిచేయాలని చూస్తుంటే, మరొకరు తమిళనాడు కోసం తాకట్టుపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. గోదావరి జలాలను తరలించుకుని పోవాలనేనా కాళేశ్వరంపై ఈ కక్ష? మీకు, మీ కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రైతులపై ఎందుకీ వివక్ష? పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణకు వచ్చారు.

అదే పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలకు ఎందుకు పాతరేశారు? పదేండ్లు గడిచినా తెలంగాణ విభజన హకులను ఎందుకు కాలరాశారు? అత్యున్నత చట్టసభలో ఇచ్చిన హామీలకే దికులేకపోతే బహిరంగ సభల్లో బీజేపీ హామీలను ప్రజలెలా విశ్వసిస్తారు? కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దెబ్బతీసే ఈ ఫెవికాల్ బంధంపై యుద్ధానికి తెలంగాణ సమాజం సిద్ధం' అని పేర్కొన్నారు.

పదేండ్ల బీజేపీ పాలన తరువాత కూడా ఉచిత రేషన్ పథకం కింద దేశంలో 80 కోట్ల మంది పేదలు ఎందుకు ఉన్నారో వివరించండి? వికసిత్ భారత్ ఎలా సాధ్యమో సెలవివ్వండి?' అని ప్రశ్నించారు. మండుతున్న ధరలు, తీవ్రమవుతున్న నిరుద్యోగం, దళితులపై జరుగుతున్న దాడులు, మైనార్టీల్లో పెరుగుతున్న అభద్రతపై.. ఒకమాట కూడా మాట్లాడకపోవడం అన్యాయం అని పేర్కొన్నారు.


అవినీతిపరులకు బీజేపీని కేరాఫ్‌గా మార్చి రాజకీయ ప్రత్యర్థులపై కక్షగట్టి పెడుతున్న కేసులను, ఎలాంటి ఆధారాలు లేకుండా చేస్తున్న అక్రమ అరెస్టులను, తెలంగాణ ప్రజలే కాదు.. యావత్ భారత సమాజం గమనిస్తున్నదని హెచ్చరించారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసిన కాంగ్రెస్‌కు ఏ దుస్థితి పట్టిందో త్వరలో బీజేపీకి కూడా దేశ ప్రజానీకం అదే గుణపాఠం చెప్పి తీరుతుందని హెచ్చరించారు.

రాజ్యాంగంపై ప్రమాణం చేసి, అదే రాజ్యాంగాన్ని కాలరాయడం భావ్యమా? రాజ్యాంగ సంస్థలను దెబ్బతీయడం ధర్మమా? అని ప్రశ్నించారు. నాడు కాంగ్రెస్ పాలనలో దేశం ఎమర్జెన్సీని చూసిందని, నేడు బీజేపీ హయాంలో అనధికార ఎమర్జెన్సీని చవిచూస్తున్నదని విమర్శించారు.



## ఎన్నికల తర్వాత థర్డ్‌ఫ్రంట్‌కు చాన్స్..
## బీజేపీకి 200 సీట్లు కూడా రావు : కేసీఆర్

**12 సీట్లు పక్కా గెలుస్తం**
**కాంగ్రెస్‌వి అబద్ధపు హామీలు**
**మోసపోయామని ప్రజలకు అర్థమైంది**
**లిక్కర్ స్కాం రాజకీయ కుంభకోణం**
**నేతలకు బెయిల్ ఎందుకు రాదో న్యాయవ్యవస్థ ఆలోచించాలి**
**ఎన్నికల తర్వాత థర్డ్ ఫ్రంట్?**
**'ఏఎన్ఐ' ఇంటర్వ్యూలో కేసీఆర్**



హైదరాబాద్, ఏప్రిల్ 30 :
'లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ 12 సీట్లు గెలుస్తుంది.. తెలంగాణకు ప్రధాన శత్రువులైన బీజేపీ, కాంగ్రెస్‌లతో మా పోరాటం కొనసాగుతుంది' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. ఏఎన్ఐకి మంగళవారం ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన, సార్వత్రిక ఎన్నికల్లో ఏ కూటమికీ 272 సీట్ల సంపూర్ణ మెజార్టీ రాదని, కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కచ్చితంగా ప్రాంతీయ పార్టీలే కీలకం కాబోతున్నయని కుండబద్దలు కొట్టారు.

మీ హయాంలో తెలంగాణకు ఎంత చేశారని భావిస్తున్నారు? ఎన్ని సీట్లు గెలుస్తారు?
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలన్నది నా కల. దాన్ని వందకు వంద శాతం సాధించిన. స్వరాష్ట్రంలో పాలన కూడా బాగా జరిగింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలకు ప్రజలు ఆకర్షితులైంద్రు. ఇప్పుడు మోసపోయినమని తెలుసుకున్నరు. ఈ లోక్‌సభ ఎన్నికల తర్వాత వందశాతం మంచి పరిణామం ఉంటుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కనీసం 12 సీట్లు గెలుస్తం.

12 సీట్లంటే.. రేవంత్‌కు ఇబ్బంది కదా?

ఎవరికి ఇబ్బందవుతుందనేది మాకు సంబంధం లేదు. పార్లమెంట్ ఎన్నికల్లో వందశాతం మంచి పరిణామం కనిపిస్తుంది. తెలంగాణ ప్రజలకు మంచి జరుగుతుంది.

ఎమ్మెల్సీ కవిత జైలులో ఉండటం వల్ల బీఆర్ఎస్‌పై ప్రభావం ఉంటుందా?
మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులందరినీ ఇబ్బంది పెట్టింది. ఎన్ని చోట్ల ఎమ్మెల్యేలను కొన్నరు, ఎంత మంది సీఎంలను గద్దె దింపింద్రు, ఎన్ని ప్రభుత్వాలను కూలదోసింద్రు, ఎన్ని అరాచకాలు చేసింద్రో ప్రజలందరికీ తెలుసు. నాపై, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌పై మాత్రం వాళ్లు చెయ్యి వెయ్యలేకపోయింద్రు. మేం ప్రజానాయకులం, శక్తివంతమైన నేతలం కాబట్టి మా వరకు రాలేకపోయింద్రు. అందుకే మమ్మల్ని రాజకీయంగా దెబ్బతీసేందుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్రంగా నాటకం రచించింద్రు. ఢిల్లీ ప్రభుత్వం చేసిన ఎక్సైజ్ పాలసీని ఒక కుంభకోణంగా చిత్రీకరించింద్రు. అసలు మద్యం పాలసీలో అవినీతికి అవకాశమే లేదు. ఇదొక తప్పుడు కేసు. ఇప్పటివరకు రూపాయి కూడా పట్టుబడలేదు. కానీ, ఈ కేసును అడ్డం పెట్టుకొని కేజ్రీవాల్‌ను, ఎమ్మెల్సీ కవితను జైలులో పెట్టింద్రు. వాళ్లిద్దరూ నిర్దోషులు. నేను దేశ ప్రజలకు మరోసారి స్పష్టంగా చెప్తున్నా. ఢిల్లీ లిక్కర్ స్కాం అనేది అసలు స్కామే కాదు. ఇది మోదీ సృష్టించిన రాజకీయ కుంభకోణం మాత్రమే. ఎవరిని జైలులో పెడుతున్నరు? ఎవరిని వదిలేస్తున్నారో చూస్తే ఇది స్పష్టంగ అర్థమవుతుంది. ఒక వ్యక్తి ఈ కేసులో అప్రూవర్‌గా మారగానే అతనికి బెయిల్ వచ్చింది. ఆయన బయటికి వెళ్లి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో బీజేపీకి రూ.50 కోట్లు చందా ఇచ్చిండు. ఒక ముఖ్యమంత్రికి బెయిల్ ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసమో న్యాయస్థానాలు ఆలోచించాలి. నా బిడ్డ కవిత ఓ ఎమ్మెల్సీ, స్టార్ క్యాంపెయినర్. ఆమె ఎక్కడికైనా పారిపోతుందా? ఎందుకు బెయిల్ దొరుకడం లేదు?. నెలలపాటు జైలులో ఎలా ఉంచుతారు?. ఒకవేళ రేపు నిర్దోషిగా తేలితే.. ఇంతకాలం జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చుతారు?. న్యాయవ్యవస్థకు నా విన్నపం ఏమిటంటే ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్, ఎమ్మెల్సీ కవిత వంటివారిని ఎప్పటివరకు జైలులో ఉంచుతారో ఆలోచించాలి. వారికి వెంటనే ఉపశమనం కల్పించాలి.

మీ పోటీ కాంగ్రెస్‌తోనా? బీజేపీతోనా?
మేము రెండు పార్టీలతో పోరాడుతున్నం. కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు శత్రువులు. అనేక అంశాల్లో ఇది రుజువైంది. అందుకే రెండు పార్టీలతో మా పోరాటం కొనసాగుతుంది.

థర్డ్ ఫ్రంట్‌కు అవకాశం ఉన్నదా?
కచ్చితంగా ఉన్నది. దేశంలో కాంగ్రెస్, బీజేపీలు సొంతంగా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. దేశవ్యాప్తంగా ప్రాంతీయ పార్టీల బలం పెరిగింది. బెంగాల్, ఢిల్లీ, పంజాబ్ ఇందుకు ఉదాహరణ. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలు కీలక పాత్ర పోషించబోతున్నయ్.

ఎన్డీయే ప్రధాని అభ్యర్థి మోదీ, ఇండియా కూటమి నుంచి ఎవరు?
ఇప్పుడే చెప్పడం తొందరపాటవుతుంది. ఈ ఎన్నికల్లో ఏ కూటమికి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీ రాదు. ఎన్డీయే కూటమి కూడా పెద్దదేం కాదు. ఎన్డీయేకు 200 సీట్లు కూడా దాటవు. ఫలితాల తర్వాత విపక్షాలు, ప్రాంతీయ పార్టీలు మాట్లాడుకొని నిర్ణయం తీసుకుంటయ్.

కాంగ్రెస్, బీజేపీకి ప్రతికూల అంశాలేమిటి?
ఈ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి వ్యతిరేకంగా ఓటెయ్యబోతున్నరు. ఇక కాంగ్రెస్ హయాం లో జరిగిన కుంభకోణాలు, అవినీతి గురించి ప్రజలందరికీ తెలుసు. రైతులకు బీజేపీ, కాంగ్రెస్‌లు అన్యాయం చేసినయ్.

మీ రాజకీయ లక్ష్యం ఏమిటి?
టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిందే జాతీయ స్థాయిలో మరింత విస్తరించేందుకు. మహారాష్ట్ర నుంచి ప్రారంభించినం. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో కూడా కొంత పనిచేసినం. అనుకోకుండా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినం. నా దృష్టిలో ప్రాంతీయ పార్టీలు ఒకేచోట పరిమితం కాకూడదు.

## ఓటు హక్కు .. అందరి బాధ్యత

**ఎన్నికలు సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేశాం**
**హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో 22,17,094 మంది ఓటర్లు**
**1944 పోలింగ్ స్టేషన్లు..807 పోలింగ్ లొకేషన్స్**
**మే 3, 4న వృద్ధులకు హోం ఓటింగ్ సదుపాయం**
**సమావేశంలో హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి**



హైదరాబాద్, ఏప్రిల్ 30 :లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నియోజకవర్గంలో 22 లక్షల 17 వేల 94 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. ఇందులో 11,25,310 మంది పురుషులు, 10,91,587 మంది స్త్రీలు, కాగా, 107 మంది ట్రాన్స్‌జెండర్స్ ఉన్నట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో 57 మంది నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రుటినీలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 19 మందిని రిజెక్ట్ చేసినట్టు వివరించారు. 8 మంది నానినేషన్‌ను ఉపసంహరించుకున్నట్టు చెప్పారు. హైదరాబాద్ పరిధిలో 1944 పోలింగ్ కేంద్రాలు, 807 పోలింగ్ లొకేషన్స్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. 85 ఏండ్లు పైబడిన ఓటర్ల కోసం హోమ్ ఓటింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. హోమ్ ఓటింగ్ మే 3, 4వ తేదీలలో నిర్వహిస్తామని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం బ్యాలెట్ పేపర్స్ ప్రింటింగ్ అవుతున్నట్టు చెప్పారు. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కోసం 203 సెక్టోరల్ ఆఫీసర్స్‌ను నియమించామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రజిత, తాసిల్దార్ జాహురుద్దీన్ పాల్గొన్నారు.


# వరి దాన్యం కొనుగోలు కేంద్రం లో వడ్లు నేర్పుతూ రైతు మృతి

- రాగంపేట లోని వరి కొనుగోలు కేంద్రం లో నేర్పుతూ ఎండ దెబ్బకు ఐతరవేణి మల్లేశం అనే రైతు మృతి



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 30 అక్షరం న్యూస్ ) కరీంనగర్ఐ జిల్లా చొప్పదండి మండలం లోని రాగంపేట కు చెందిన ఐతరవేణి రాజేశం(తండ్రి పేరు వేంకట నర్సయ్య)వయస్సు 47 అనే రైతు వడ్లు నేర్పుతూరాగంపేట గ్రామంలో ఆర్నకొండ ప్యాక్స్ వారు నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రంలో మధ్యాహ్నం 12:45 కు ఆకస్మిక మృతి చెందారు.ఈయన తనకున్న రెండేకరాల భూమిలో వరి పంటను సాగు చేశాడు. ఈయన తనకున్న భూమిలో పండించిన వరి దాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రంలో వడ్లను నేర్పుతూ ఎండ వేడిని తట్టుకోలేక చనిపోవడం దురదృష్టకరం.ఈయనకు ఇద్దరు పిల్లలు. ఐతరవేణి రాజు బీటెక్ మొదటి సంవత్సరము చదువు చుండగా, కూతురు పదవ తరగతి మంగళవారం రోజునే ఉత్తీర్ణత సాధించినది. చనిపోయిన రైతు మల్లేశం ను ప్రభుత్వం ఆదుకొని వారి కుటుంబం లో ఒకరికి ఉద్యోగం కలిపించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్ ఎస్ సి ఫలితాల్లో భద్రాచలం మైనారిటీ గురుకులం బాలుర పాఠశాల విద్యార్థుల విజయకేతనం




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : తెలంగాణ ఎస్ ఎస్ సి బోర్డు ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో భద్రాచలం మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ ప్రకటించారు. మా పాఠశాల ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో ఉన్నప్పటికీ మా విద్యార్థులు తమ ఉత్తమ ప్రతిభను కనుపరిచి 100 శాతం ఉత్తీర్ణత ను సాధించడంలో సఫలీకృతులయ్యారని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ ఫలితాల్లో మొత్తం 36 మందికి గాను 36 మంది ఉత్తీర్ణులయ్యారు,కాగా అందులో పూనెం అభిరామ్ 9.2 మరియు హమ్మద్ నౌమాన్ పాషా 9.2 జిపిఏ సాధించగా యేసు అభిలాష్ మరియు షేక్ తన్వీర్ 9.0 జిపిఏ సాధించారు, అదేవిధంగా షేక్ అమాన్, సయ్యద్ రఫిక్ హైమద్, షేక్ సాదిక్, షేక్ సోహైల్ 8.8 జిపిఏ సాధించారు. అదేవిధంగా 8.0 జిపిఏ పైన మార్కులు సాధించిన విద్యార్థులు 13 మంది అని సగర్వంగా తెలియజేశారు. రానున్న విద్యా సంవత్సరాలలో మరింత మెరుగైన ఫలితాలను సాధిస్తామని తమ ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటించారు. ఈ విజయంలో భాగమైన ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బందిని ప్రిన్సిపాల్ అభినందించారు.

# ప్రజలే బలరాం నాయక్‌ని గెలిపించుకుంటారు....

- అభివృద్ధి చేయగల సమర్థత,సత్తా ఉన్న బలరాం నాయక్ లాంటి నాయకుడు గెలిచి పార్లమెంట్ కి వెళితేనే నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది..
- మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 30 /అక్షరం న్యూస్ :
మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించాలని కోరుకుంటూ మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి సారధ్యంలో భద్రాచల పట్టణంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ప్రచారంలో భాగంగా ప్రజల వద్దకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులను ఆప్యాయంగా పలకరిస్తూ, గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే భద్రాచల నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సిసి రోడ్లు, సైడ్ డ్రాయింగ్స్, కరెంటు స్తంభాలు వేయించి అభివృద్ధికి పునాదులు వేశారని, పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో ఏ రోజు కూడా ఒక అభివృద్ధి పని చేయడం అనేది మేము ఎరగమని ప్రజలు నాయకులతో వాపోయారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ... నిజంగా భద్రాచల నియోజకవర్గంలో అభివృద్ధికి పునాదులు వేసింది గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఉన్నటువంటి ఇప్పటి కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ హయాంలోనైనని.తెలంగాణ ఆవిర్భావం తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ, ఏ రోజు కూడా భద్రాచల అభివృద్ధి గురించి ఈ ప్రాంత సమస్యల గురించి ఆలోచన చేయలేదని, కనీసం రాముల వారి కళ్యాణానికి భద్రాచలం వచ్చే తీరిక అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు లేకుండా పోయిందని, అలాంటి అహంకార పూరిత పాలనే ఈరోజు కేసీఆర్ పతనానికి కారణమైందని ఆయన అన్నారు.ఇక్కడి ప్రజలతో సత్సంబంధాలు కలిగి నియోజకవర్గనీ అభివృద్ధి చేయగల సత్తా ఉన్న పోరిక బలరాం నాయక్ ని మే 13వ తేదీన జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంట్కు పంపించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల ప్రచారంలో.... ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము, అన్నేం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, మహిళా కాంగ్రెస్ నాయకుల తుమ్మల రాణి, కట్ట కళ్యాణి ,రూప దేవి, పద్మప్రియ ఎస్సీ సెల్,ఎస్టీ సెల్,మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు.

# నా ప్రాణం ఉన్నంతవరకు ఓటు వేసిన ప్రతి ఒక్కరినీ మర్చిపోను

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- భద్రాద్రి డివిజన్ అభివృద్ధి నా ప్రధాన ఎజెండా
- పార్టీలకు అతీతంగా సమస్యలు పరిష్కరిస్తా
- 3 నెలల్లోనే 59:90 కోట్ల పనులు ప్రారంభం
- ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా....



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 30 /అక్షరం న్యూస్ : తనను నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి, ప్రజల ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గ ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సాయశక్తుల కృషి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తలంపుతోనే రెండు శతాబ్దాలుగా రాజకీయంలో కొనసాగుతున్నాను. నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారాను తప్ప ప్రలోభాలకు కాదని, భద్రాచలం చరిత్ర ఒకసారి చూసుకుంటే ఒక పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే భద్రాచలంలో ప్రతిపక్షం ఎమ్మెల్యే ఉండేవారు. అందువలన నియోజవర్గం అభివృద్ధి చెందటం లేదని కారణంతోనే పార్టీ మారానని ఎమ్మెల్యే వెంకట్రావు తెలిపారు. మూడు నెలల్లోనే వెంకటాపురం మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని, ఎన్నికల అనంతరం చర్ల మండలానికి ఫైర్ స్టేషన్, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల్లో మంచినీటి సమస్య, ఇతర సమస్యలు అలాగే పై మండలంలో అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నవీకరణ చేసేందుకు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి రైతులకు సాగునీటి కష్టాల లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే దుమ్ముగూడెం మండలం లో గుర్రాలబైలు, లచ్చిగూడెం లో 3 కోట్ల రూపాయల నిధులతో చెక్ డ్యాములు పనులు ప్రారంభించడం జరిగిందని చర్ల మండలంలోని పెద్ద మీడిసీలేరు లో కూడా 3: 30 కోట్లు లతో చెక్ డాం పనులు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.భద్రాచలం దేవస్థానం అభివృద్ధి. అయిదు పంచాయతీల విలీనం , ఇప్పటికే భద్రాచలం లో కరకట్ట పనులు జరుగుతున్నాయి. సొంతిల్లు లేని పేదలకు సొంతిల్లు కల సహకారం చేస్తానని అన్నారు. నేను గెలవడం కోసం సహాయ శక్తుల కష్టపడ్డ ప్రతి ఒక్కరిని నేను మర్చిపోలేదు. నా మనసులో సుస్థిర స్థానం ఉందని అన్నారు. నా ప్రాణం ఉన్నంతవరకు ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా, పార్టీలకు అతీతంగా మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ప్రజలకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భరోసా ఇచ్చారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తమకే కష్టం వచ్చినా తనను సంప్రదించాలని ప్రజలను కోరారు .కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ,పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. తద్వారా నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## 10 ఫలితాలలో రూప హై స్కూల్ జయకేతనం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : తెలంగాణ ఎస్ ఎస్ ఎస్సి బోర్డు ప్రకటించిన పది ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన రూపా హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురేశారు. రూపాయి స్కూల్ విద్యార్థులైన ఐశ్వర్య9.8 హర్షిత్ 9.7 యశ్వంత్ 9.2 హాశరథ్ 9.2 రుతిక 9.0 నోహిత 9.0 జిపిఏ సాధించడమే కాక 100% ఉత్తీర్ణత సాధించి విద్యా ప్రపంచంలోని మరోసారి ఎగిరేశారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో కరస్పాండెంట్ ముని కేశవ్ మహాలక్ష్మి లు మాట్లాడుతూ. రూపాయి స్కూల్లో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఆ ఫలితంగానే 10 ఫలితాలలో విజయకేతనం ఎగిరేసామని అన్నారు. భద్రాచలం పరిసర ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు రూపా ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటు చేశామని దాన్ని అనుగుణంగానే విద్యార్థులకు విద్యుత్ తో పాటు క్రీడలు సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రత్యేక శిక్షణను ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ విజయంలో పాఠశాల లా ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ విజయంతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు రూపాయి స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## 10 ఫలితాలలో దివ్య హైస్కూల్ ప్రభంజనం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : తెలంగాణ ఎస్ ఎస్ ఎస్సి బోర్డు ప్రకటించిన పది ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన దివ్య హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. దివ్య హైస్కూల్ కు చెందిన వై దీక్షిత 9.5 ఎం లీలా ప్రశాంత్ 9.5 కే వర్షిత వాణి 9.3 సిహెచ్ వెంకట సాయిరాం 9.3 ఈ శరణ్య 9.3 మార్కులు ఎస్కే రోషిని 9.2 ఎస్ జోష్ణప్రియ 9.2 వి ఆర్య వర్ధన్ 9.2 సాధించడమే కాక 98% ఉత్తీర్ణత సాధించి పట్టణంలోనే దివ్య హైస్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో కరస్పాండెంట్ కిషోర్ రమణారెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో మంచి ఫలితాలు సాధించామని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీపడుతూ దివ్య హైస్కూల్ విద్యార్థులు జిల్లాలో అగ్రస్థానం నిలిచారని అభినందించారు. విలువలతో కూడిన విద్యను అందించడమే దివ్య హైస్కూల్ యొక్క ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం దివ హైస్కూల్లో మొత్తం ఎనిమిది మంది విద్యార్థులు జిపిఏ 9 పాయింట్స్ కి పైగా సాధించి దివ్య హై స్కూల్ కి మంచి పేరు తెచ్చి పెట్టారని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# ఎంపిటిసి పదవికి రాజీనామా




పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్30/ అక్షరం న్యూస్: స్థానిక ఎంపిటిసి-2 బోనాల వెంకటస్వామి తన ఎంపిటిసి పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను వ్యక్తిగత కారణాల వల్ల కేవలం కమాన్ పూర్ ఎంపిటిసి పదవికి మాత్రమే రాజీనామా చేయడం జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీకి కాదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో పదవులు పొంది కీలక నేతలుగా వ్యాహరించిన వారు పార్టీని వీడుతున్నారని, రేపో మాపో మరికొందరు నాయకులు సైతం పార్టీ మారే యోచనలో ఉన్నారన్నారు. తాను మాత్రం బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని మరోమారు స్పష్టం చేశారు. తన రాజీనామా పత్రాన్ని జడ్పి సిఈవో కు అందజేసీ తన రాజీనామాను ఆమోదించాలని కోరనున్నట్లు తెలిపారు.



# ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన జిఎం ఎన్ సుధాకర రావు

పెద్దపల్లి/సింగరేణి/ ఎప్రిల్ 30/ అక్షరం న్యూస్: వేసవికాల ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని జిఎం ఆర్జీ-3 మరియు ఏపిఏ ఎన్ సుధాకర రావు అన్నారు. ఆర్జీ-3 మరియు ఏపిఏ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను స్థానిక రాణి రుద్రమదేవి క్రీడాప్రాంగణం నందు 18 సంవత్సరాల లోపు ఉన్న సింగరేణి ఉద్యోగుల పిల్లల కొరకు ఏర్పాటు చేసిన వేసవికాల ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆర్జీ -3 మరియు ఏపిఏ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో పిల్లల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక అభివృద్ధికి దోహదపడేల ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగినదని, ఇందులో ఫుట్ బాల్, వాలీబాల్, ఆర్చరీ, హాకీ క్రీడలలో 25 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ సదుపాయాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్రీడా మైదానంలో ఉన్న సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని, శిక్షణ కొరకు నియమించిన శిక్షకులు క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలని, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని, ఓఆర్ఎస్ ప్యాకేట్స్, త్రాగునీటిని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం జి రఘుపతి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సి రెడ్డి, ఐఎన్ టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ వెంకట రమణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, గౌరవ కార్యదర్శి వి సునీల్ ప్రసాద్, సీనియర్ క్రీడా కారులు కే వెంకట నరసింహా రెడ్డి, జువ్వజీ అంజి, కెఎల్వి ప్రసాద్, బి వెంకటేశ్వర్లు, శిక్షకులు ముఖేష్ కుమార్, అగ్గి నాగరాజు, రవి తో పాటు ఇతర అధికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఏప్రిల్ 30 /అక్షరం న్యూస్ : దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ముందు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యులు పట్టణ కాంగ్రెస్ నాయకులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి మాట్లాడుతూ సంఘం జాతీయ అధ్యక్షులు డివి రాజు ఉపాధ్యక్షులు కళ్యాణి ల ఆదేశానుసారం భద్రాచలంలో వేసవికాలం నేపథ్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్టు తెలియజేశారు. రోజురోజుకీ పెరుగుతున్న ఎండల నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వైద్యులకు అందుబాటులో ఉండేలాగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. దిశా ఆధ్వర్యంలో అనేక రకాల బహుముఖ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అందరి సహాయ సహకారాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సంఘం సిద్ధంగా ఉందని పూజల లక్ష్మి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నవాబ్ తో పాటు దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు సన్మానం



పెద్దపల్లి/సింగరేణి/ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్: ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు మంగళవారం జీఎం కార్యాలయములో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆర్జి–3 మరియు ఏపిఏ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. సుధాకర రావు ఇతర విభాగ అధిపతులు, అధికారులతో కలిసి ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ విరమణ పొందుతున్న సివిల్ విభాగం జూనియర్ ఇంజినీర్ నల్ల రాజేశం, పర్సనల్ విభాగం డిప్యూటీ సూపరిటెండెంట్ కళ్యాణం సుధాకర్ లను సింగరేణి యాజమాన్యం తరుపున శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. వారితో పాటుగా కార్మిక సంఘాల నాయకులు, సహచర ఉద్యోగులు సన్మానించారు. అనంతరం జీఎం ఎన్ సుధాకర రావు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు వారితో ఉన్నటువంటి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో రాజేశం మరియు సుధాకర్ సుమారుగా 35 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గనులు, విభాగాల్లో విధేయతతో, అంకిత భావంతో పనిచేసి సహఉద్యోగుల మరియు అధికారుల మన్ననలు పొందారన్నారు. వ్యక్తిగతంగా కూడా కుటుంబాన్ని చక్కగా తీర్చిదిద్ది పిల్లలను ఉన్నత స్థాయిలో నిలబెట్టారని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు సంస్థలో వారి అనుభవాలను తెలియజేస్తూ సింగరేణి సంస్థలో పనిచేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అంతే కాకుండా సంస్థ వల్లే వారి కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ పి ఎలీషా, ఎస్వోటు జీఎం లు జీ రఘుపతి, బి సత్య నారాయణ, ఫైనాన్స్ ఎజీఎం పీ శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సిహెచ్ వెంకట రమణ, డిజీఎం ఐఈడి కే చంద్రశేఖర్ పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పీ రాజారెడ్డితో పాటు ఇతర గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# 2024 ఎస్ ఎస్ ఎస్సి ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విజయ ప్రభంజనం

**10 ఫలితాలలో ఉమ్మడి జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : ఎస్ ఎస్ సి బోర్డు మంగళవారం నాడు ప్రకటించిన పది ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విజయ ఢంకా మోగించి ఉమ్మడి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన బిట్ల హాసిని 10/10 జి పి ఏ రేపాక .నాగ సాయి మోనిష్ 9.7/10 జి పి ఏ కోటగిరి దేవి ప్రసన్న 9.2 /10 జి పి ఏ సేరు. నాగ శ్రీవల్లి 9.2/10 జి పి ఏ బోడా జాహ్నవి 9.2 /10 జి పి ఏ ఏనుక సాద్విక్ 9.0/10 జి పి ఏ తిరువీజుల జశ్విని 9/10 జి పి ఏ కుందమల్ల వర్షిత వర్ధిని 9/10 జి పి ఏ పాయింట్స్ తో పాటు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు మరోసారి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల పేరును మారుమోగించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆ వరణలో నిర్వహించిన అభినందన సభలో విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పది ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్య సంస్థలు తిరుగులేని విజయాలు సాధించాయని అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులే ఛాంపియన్లుగా నిలిచారని గుర్తు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంతో నెలకొల్పిన లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు లక్ష్యానికి అనుగుణంగానే ఉత్తమ ఫలితాలను సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. లిటిల్ ఫ్లవర్స్ లో విద్యను అభ్యసించిన విద్యార్థులు అన్ని రకాల పోటీ పరీక్షలలో కూడా అగ్రస్థానంలో నిలుస్తున్నారని స్పష్టం చేశారు. ఈ అభినందన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో త్రివేణి ప్రభంజనం

**పది పాయింట్లు సాధించిన ముగ్గురు విద్యార్థినులు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఏప్రిల్ 30 /అక్షరం న్యూస్ : ఎస్ ఎస్ ఎస్సి బోర్డు ప్రకటించిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన త్రివేణి విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 100% ఉత్తీర్ణతో పాటు10/10 జిపిఏ – పారెల్లి భవ్య శ్రీ 10/10కర్రీ రుచిత10/10 ఎలప్రోలు రేఖ తేజస్వి10/10 జీపీఏ సాధించగా 9.8 జిపిఏ ఆరుగురు విద్యార్థులు –9,7 జిపిఏ 9 మంది విద్యార్థులు 9.5 జిపిఏ ఐదుగురు విద్యార్థులు తోపాటు,9.3 జిపిఏ– ముగ్గురు 9.2 జిపిఏ– నలుగురు,9 జిపిఏ– ఆరుగురు విద్యార్థులు సాధించగా 8 జిపిఏ తో 24 మంది విద్యార్థులు ఉత్తీర్తో సాధించారు. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల ఆవరణలోని ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను త్రివేణి యాజమాన్యం, ప్రిన్సిపాల్ మంజుల, ఏవో బాబురావు ,వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి నువ్వు మాట్లాడుతూ విద్యార్థుల త్రివేణి విద్యాసంస్థల విద్యార్థులు జిల్లాలోనే ఉత్తమ ఫలితాలు సాధించి అగ్రస్థానంలో నిలిచారని అభినందించారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాడమిక్ ఇంచార్జ్ నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్ రెడ్డి, బోధన బోధ నేతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొని అభినందించారు

# ప్రతి పౌరుడు ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి

**-మంథని ఆర్డీవో హనుమ నాయక్.**



పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్30/ అక్షరం న్యూస్: మంగళవారం మండల కేంద్రం మరియు జూలపల్లి గ్రామాలలో ఆర్డీఓ హనుమ నాయక్ పర్యటించి పోలింగ్ స్టేషన్లు మరియు ఓటర్ స్లిప్స్ పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించారు. పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు మరియు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చల్లని త్రాగు నీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓటర్ స్లిప్స్ పంపిణి లో పాల్గొని ఓటర్లతో మాట్లాడుతూ, ఓటు ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు అని ప్రతి ఒక్కరు తమ ఓటును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆరిపోద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ సూదాటి కోటేశ్వర్ రావు, ఆర్ఐ సముదాని పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు : జ్ఞానేశ్వర్ ముదిరాజ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్ లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని లంకల సంజీవ్ గారు మరియు ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరై కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. గత పాలనలో బీఆర్ ఎస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. అందుకే బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై లేని పోని ఆరోపణలు చేస్తూ, తాము గతంలో రాష్ట్రానికి ఏం చేశారో చెప్పలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఈ నెల 13 వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ ప్రేమ్ లత, డిప్యూటి మేయర్ రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్ టీంకు రెడ్డి, కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి, సదానంద తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన జీ.శ్రావణ్ కుమార్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ రావడం ఖాయమని రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జీ.శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం జీ.శ్రావణ్ కుమార్ బీఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ నరేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన శ్రవణ్‌కుమార్‌ను వారు పార్టీ ఖండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీ.శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు మక్కువ చూపుతున్నారన్నారు. అందుకే బీఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు తథ్యం : అత్తాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీ.ప్రవీణ్‌రెడ్డి, సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం అత్తాపూర్ డివిజన్లో పార్లమెంట్ ఎన్నికల భాగంగా చేవెళ్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా అత్తాపూర్ రాంభాగ్, వీకర్ సెక్షన్ బస్తితో పాటు పలు బస్తిలలో ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి వివరిస్తూ రంజిత్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిద్దెల సురేష్ రెడ్డి, కే శ్రీకాంత్ రెడ్డి, ధన్ పాల్ రెడ్డి ,భాస్కర్ గౌడ్, నాగరాజ్, మధు రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రాజు, కృష్ణ, శివారెడ్డి, నరేష్, పి.ఎం.రెడ్డి, శేఖర్, మహేందర్ రెడ్డి, సంతోష్, అర్జున్ రెడ్డి, శివశంకర్, మహిళలు పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తీవ్ర ఎండ దెబ్బతో యువ రైతు ఆకస్మిక మృతి

- **ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యనే**
- **ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే రైతు చనిపోయాడు**
- **తక్షణమే ప్రభుత్వము 25 లక్షల ఎక్స్ గ్రేషియ ఇచ్చి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి**
- **చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**



చొప్పదండి /కరీంనగర్, ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగం పేట గ్రామానికి చెందిన రైతు ఐతరవేణి రాజేశం రాగంపేట లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను నేర్పడానికి వెల్లి ఎండ దెబ్బతో హఠాన్మరణం చెందినాడు . ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వెంటనే జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు వెంటనే జరగాలని, లేకుంటే ఇలాంటి ఘటనలు పునరావృతము అవుతాయని, లారీల కొరత లేకుండా చూసి కొనుగోళ్ళను వెంట వెంటనే ప్రారంభించాలని రవి శంకర్ కోరినారు.

## రియల్ ఎస్టేట్ కంపెనీని మోసగించిన కౌన్సిలర్ అరెస్ట్


- **కౌన్సిలర్‌తో పాటు అతని భార్య, మరొకరి రిమాండ్**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : నకిలీ పత్రాలు సృష్టించి ఓ రియల్ ఎస్టేట్ సంస్థ నుండి 3.13 కోట్లు వసూళ్లకు పాల్పడిన నార్సింగి మున్సిపాలిటీకి చెందిన ఓ కౌన్సిలర్ ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అతనితో పాటు కౌన్సిలర్‌కు సహకరించిన అతని భార్య, మరొకరిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగ్ ప్రాంతానికి చెందిన పత్తి శ్రీకాంత్ (54), అతడి భార్య పత్తి ప్రేమలత(38), దర్శనం శివ రాజ్ (45) ముగ్గురు నార్సింగ్ సర్వేనెంబర్ 298లో ఉన్న 30 ప్లాట్లపై తమకు హక్కులు ఉన్నాయని నమ్మబలికారు. ఈ క్రమంలో సర్వే నెంబర్లోని 30ప్లాట్లలో కొన్నింటికి విక్రయించేందుకు ఎన్ఓసీ ఉందని, మరికొన్ని ప్లాట్లకు ఎన్ఓసీ వస్తుందని చెబుతూ సూర్యా డెవలపర్స్ నిర్వాహకుడు సీహెచ్ శ్రీనివాసరావుకు విక్రయించేందుకు ఒప్పందం చేసుకున్నారు. డెవలప్మెంట్ అగ్రిమెంట్ కం జీపీఏ చేస్తామని చెప్పి, శ్రీనివాసరావు నుంచి రూ.3.13 కోట్లను తీసుకున్నారు. రోజులు గడిచినా జీపీఏ చేయకపోవడంతో డబ్బు తిరిగి ఇవ్వాలని శ్రీనివాసరావు కోరగా, వారు రెండు చెక్కులు ఇచ్చారు. బ్యాంకు ఖాతాల్లో డబ్బు లేకపోవడంతో చెక్కులు బౌన్స్ అయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నార్సింగ్ పోలీసులు, ఈఓడబ్ల్యూ విభాగానికి బదిలీ చేశారు. డీసీపీ కె ప్రసాద్ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన ఈఓడబ్ల్యూ ఇన్స్పెక్టర్ బి.నరహరి ముగ్గురు నిందితులు శ్రీకాంతరావు, ప్రేమలత, శివరాజ్ లను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం : తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ నేతాజీనగర్ వెంకటేశ్వర కాలనీలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ధనుంజయ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ టీపీసీసీ కార్యదర్శి సానెం శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్‌రెడ్డి, ఎంపీ కుమారుడు ఆర్యన్ రెడ్డి, ఇతర నాయకులు సిహెచ్ గోపాల్, శ్రీనివాస్ గుప్త, సబితారెడ్డి, బ్రహ్మచారి, గోపాల్, అనిత, సువర్ణ, గీత తదితరులు పాల్గొన్నారు.



## బీజేఎంసీ కమిషనర్‌పై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ సాగర్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారని కార్పోరేషన్ కార్పొరేటర్ సాయిసాగర్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెఎంసిలో అభివృద్ధి కార్యక్రమాలపై కార్పోరేషన్ కార్యాలయంలో మేయర్ ఛాంబర్‌లో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కార్పొరేటర్ల కుటుంబ సభ్యులతో సమావేశాన్ని కమిషనర్ నిర్వహించినట్లు తెలిపారు. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు అవుతుందన్నారు. ఈ మేరకు వార్తాపత్రికలో కథనం ప్రచురితమైందన్నారు. కమిషనర్ కార్పొరేటర్లు, వారి కుటుంబ సభ్యులతో పాటు నిబంధనలకు విరుద్ధంగా అనేక చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. సామాన్య ప్రజలను హింసిస్తున్నాడని, ఆయన రాజకీయ నాయకులు, కార్పొరేటర్లు, కార్పొరేటర్ల కుటుంబ సభ్యులకు మద్దతు ఇస్తున్నాడని తెలిపారు. ఈ మేరకు విచారణ జరిపి ఆయనపై వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు.

## పదవ తరగతి ఫలితాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మంచి ఫలితాలు సాధించింది

### భద్రాద్రి జిల్లా రాష్ట్రంలో 26వ స్థానంలో నిలిచి గత సంవత్సరం కంటే 11.86 శాతం అధిక ఉత్తీర్ణత నమోదు జిల్లా కలెక్టర్: ప్రియాంక అల



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఏప్రిల్.30/ అక్షరం న్యూస్‌బీ మంగళవారం విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మంచి ఫలితాలు సంధించినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర చారి నేడు విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలను జిల్లా కలెక్టర్ కు అందజేసారు. ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలకు 12,294 మంది విద్యార్థులలో 5,875 మంది బాలురు, 6,419 మంది బాలికలు వున్నారు. బాలురు 5,181 మంది ఉత్తీర్ణత సాధించి 88.19శాతం శాతంగా వుండగా బాలికలు 5,931 మంది ఉత్తీర్ణత సాధించి 92.40శాతం లో శాతం వున్నారని, బాలుర కంటె బాలికలు 4.217 శాతం ఎక్కువ ఉత్తీర్ణత సాధించారన్నారు. గత సంవత్సరం 78.53శాతం ఉత్తీర్ణత వుండగా ఈ సంవత్సరం 90.39శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 26వ స్థానంలో నిలిచారని,ఇది గత సంవత్సరం కంటే 11.86 శాతం అధిక ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 87 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో ప్రైవేట్ పాఠశాలలు 35, ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలలు 52. అదే విధంగా 10 జీపీఏ 70 మంది విద్యార్థులు సాంధించగా 68 ప్రైవేట్ విద్యార్థులు, 2 ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాల విద్యార్థులు వున్నారు. 0 (జిరో) శాతం ఒక్క పాఠశాల అది కూడా ప్రైవేట్ పాఠశాల అని, రీ కౌంటింగ్, రీ 'వెరిఫికేషన్ కోసం మే నెల 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని, ఫెయిల్ అయిన విద్యార్థులు మే నెల 16 లోపు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా సంబంధిత పాఠశాలలో ఫీ చెల్లించ వచ్చునని, ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఏసీ.జి.ఎస్ మాధవరావు ఇందుల పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో 138వ మే డే ను ప్రతి కార్మికుడు ఘనంగా నిర్వహించుకోవాలి.. కోడం స్వామి



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని ప్రతి కార్మికుడు అమాలి కార్మికులు ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు అదేవిధంగా ఇంకా వివిధ సంస్థల్లో పని చేస్తున్న వారందరూ నేడు 138వ మే డే సందర్భంగా కార్మికుల ఎర్రజెండా ఎగరవేయాలని పండుగను ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చిన సిపిఐ మండల కార్యదర్శి కోడం స్వామి ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మేడే కార్యక్రమాన్ని ప్రతి కార్మికులు జెండా ఎగరేసి ఒక పండగలా చేసుకోవాలని ఈరోజు సెలవు ప్రకటించి ఘనంగా జరుపుకోవాలని అన్నారు అదేవిధంగా కేంద్రంలో బిజెపిని గద్దె దించాలి రాష్ట్రంలో సిపిఐ మరియు కాంగ్రెస్ పొత్తులో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి అయినా గడ్డం వంశి ని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు

ఈ నేపథ్యంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు గత పది సంవత్సరాలు బిజెపి అధికారంలో ఉండి పేదలకు చేసింది ఏమీ లేదని బిజెపి ప్రభుత్వం ఆదానీ అంబానీలో అలాంటి వారికి కొమ్ము కాస్తూ పేదలకు అన్యాయం జరిగిందని అన్నారు పేదలకు న్యాయం జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి మరియు మండల సహకార దర్శి ఆళ్ల శ్రీనివాసరెడ్డి సిపిఐ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె గట్టయ్య మరియు హమాలీ కార్మికులు శంకరయ్య వేల్పుల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ' మహిళలు ఆకాశంలో సగం కానీ అవకాశాలు మాత్రం శూన్యం "





- ప్రైవేటీకరణ కారణంగా బడుగు బలహీనవర్గాలు ఆర్థికంగా చితికి పాయాయి...
- మహిళలు ఆర్థిక స్వావలంబనతో తమ సాధికారతను సాధించ గలరు రాడి యన్స్ న్యూస్ పోర్టల్ అసోసియేట్ ఎడిటర్ : ఆయేషా సుల్తానా
- పురుషులతో సమానత్వం కోసం ఇంకా పోరుబాటలోనే మహిళలు ఉన్నారు సఖీ అడ్మిన్ : సరిత
- చాకలి ఐలమ్మ వంటి వీర వనితల స్ఫూర్తిగా మహిళలు తెగువ చూపాలి: శ్వేత

ఖమ్మం జిల్లా/ ఏప్రిల్ 30/అక్షరం న్యూస్ బీ ఆకాశంలో సగం అనగా జనాభాలో సగం ఉన్నటువంటి మహిళ అవకాశాలలో మాత్రం శూన్యమని రాడియన్స్ న్యూస్ పోర్టల్ అసోసియేటెడ్ ఎడిటర్ ఆయేషా సుల్తానా అన్నారు. మంగళవారం పాత బస్టాండ్ సమీపంలో గల శ్రీధర్ లాడ్జ్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ప్రపంచీకరణ సమస్యలు , సవాళ్లు, పోరాటాలు మహిళల సామాజిక బాధ్యత ,కర్తవ్యాలు అనే అంశం పై మహిళా సదస్సులో ఆయేషా సుల్తానా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచీకరణలో భాగంగా దేశంలో అమలు పరచబడ్డ సరళీకరణ , ప్రైవేటీకరణ కారణంగా బడుగు బలహీనవర్గాలు ఆర్థికంగా చితికి పోవడం , ఆ ప్రభావం కుటుంబాలపై పడటం , ముఖ్యంగా మహిళలు కుటుంబ భారాన్ని పోషించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మహిళలు విద్యా, వైద్యం కూ నోచుకోలేని దుస్థితి వల్ల రక్త హీనత, పౌష్టిక ఆహార లోపంతో సతమత మౌతున్న మహిళలకు ప్రపంచి కరణ అనేక సమస్యలు తీసుకొచ్చిందన్నారు. మొదటినుంచీ సమస్యలతో జీవితం ప్రారంబించిన మహిళలు ఆర్థిక స్వావలంబనతో తమ సాధికారత సాధించ గలరని పేర్కోన్నారు. సఖీ అడ్మిన్ సరిత మాట్లాడుతూ సమాజంలో మహిళలంటే చిన్నచూపు ఉందని , పురుషులతో సమానత్వం కోసం ఇంకా పోరుబాటలోనే మహిళలు ఉన్నారని తెలిపారు. విధి వంచిత మహిళలకు తమ సఖీ సెంటర్ ఆదుకుంటుందని , న్యాయ సహాయం, వైద్య , పోలీస్ పరంగా అండగా నిలువడం, కౌన్సిలింగ్ చేయడం , వంచితులకు న్యాయం కలిపించడం సఖీ ఉద్యేశ్యమన్నారు. చిట్యాల ఐలమ్మ ముని మనవరాలు శ్వేత మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వంటి వీర వనితల స్ఫూర్తిగా.. మహిళలు తెగువ చూపాలన్నారు. ప్రస్తుతం మహిళలు ఆకాశంలో ఎగిరే స్థాయిలో , వివిధ రంగాల్లో తమ ప్రతిభ కనబరిచి, ఆడదంటే సమాజంలో అలుసుగానే ఉందన్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో మనం మరింత పట్టు దళతో పురోగమించాలని పిలుపు నిచ్చారు. మహిళా సదస్సు కూ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన తెలంగాణా ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణా రావు, రిటైర్ సిఐ నాగయ్యలు మాట్లాడుతూ మహిళల సమస్య సాధనలో తమ మద్దతు ఉంటుందని చెప్పారు. వీర నారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మామీడాల ఝాన్సీ మాట్లాడుతూ వీర నారి మణుల ఆశయ సాధనకు పాటూ పడుతుందని పేర్కొన్నారు. తొలుత చిట్యాల ఐలమ్మ , సావిత్రి భాయి పూలే, రమభాయ్ అంబేద్కర్, ఫాతిమా షేక్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి , నివాళ్ళు అర్పించారు. సమితి గౌరవ సలహా దారులు షేక్. నజిమా అద్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథి ఆయేషా సుల్తానా తో పాటు మిగతా వక్త లను శాలువా కప్పి , ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# పదేళ్ల అభివృద్ధిని,సంక్షేమాన్ని..వంద రోజుల్లో సమాధి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.మాజీ ఎమ్మెల్యే చల్లా



హన్మకొండ జిల్లా /పరకాల టౌన్ /అక్షరం న్యూస్ : మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రజల గోసకు కారణమైన ఈ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతు తెలుపాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలను కోరాడు.మంగళవారం నియోజకవర్గంలోని పరకాలమండలం కామారెడ్డిపల్లి, అలియాబాద్, పోచారం ,వెల్లంపల్లి,మల్లక్కపేట,వెంకటాపూర్,హైబోతుపల్లి,లక్ష్మీపురం,పైడిపల్లి,నాగారం గ్రామాలలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించాడు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. ప్రజలు ఉపాధి కోసం మళ్లీ విదేశాల బాట పట్టాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశనైకే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్ గారిదన్నాడు.కానీ కాంగ్రెస్ సర్కార్‌లో పచ్చని పంటలతో కళకళలాడే భూములు బీడుగా మారాయని విమర్శించాడు. పదేండ్లు అద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లోనే కుప్పకూల్చారని ఆగ్రహం వ్యక్తంచేశాడు.మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను తరిమేయాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపాలని ప్రజలను కోరాడు.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదన్నాడు.కాంగ్రెస్,బిజెపి పార్టీలు రెండు ఒకటేనని ఆ పార్టీలకు ఓటువేసి ప్రజలు మళ్లి మోసపోవద్దని సూచించారు.వరంగల్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను అత్యధిక మెజారిటితో గెలిపించుకొని కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సిలివేరు మొగిలి,మండల అధ్యక్షులు,వైస్ ఎంపిపి చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి,నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి,మేడిపెల్లి శోభన్, కోరే రమేష్,గురిజపల్లి ప్రకాష్ రావు,ఆముదాలపల్లి అశోక్ గౌడ్,ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు




**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం కాసులపల్లికి చెందిన ట్రినిటీ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు పి.యశ్వంత్ పవన్ 10/10 ,వై.కార్తీక్ ,ఎన్.చందన, కె.సాహితీ9.7/10,ఎన్.సుప్రజిత్,శ్రీహర్ష 9.5/10.ఇ.మీనాక్షి,ఇ.మనోహర్,9.3/10.మొత్తం ఫలితాలు. 100% విద్యార్థులు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి,ప్రిన్సిపాల్ బాపురెడ్డి,ఉపాధ్యాయులు భూదేవి నర్సయ్య,రామస్వామి,శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గూళ్ళ పూర్ణచందర్



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామల లింగమూర్తి, పొన్నాల మురళి, బొల్లంపల్లి రాజయ్య, చల్లూరి ఐలయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షునిగా గూళ్ళ పూర్ణచందర్, ఉపాధ్యక్షునిగా సట్ల మధు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అంబాల రాజ్ కుమార్ లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ నాయకులు తమపై నమ్మకం ఉంచి తమకు బాధ్యతలు అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని,తమ నియామకానికి సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి కాంతారావు, సట్ల రాంబాబు గౌడ్, బొంతల రాజు, నగర బోయిన నాగరాజు, మొండెడ్ల గోపాల్, గడల కుమార్, పోలవేణి రాజయ్య, గూళ్ళ మొగిలి, సట్ల చంద్రబాబు, కత్తుల రవి, బొల్లంపల్లి సంజీవ్, సంఘ ఐలయ్య, జనగాం బిక్షపతి, అంగిడి చంద్రబాబు, కొక్కిస భద్రయ్య, కనకం రాజ కొమురయ్య, సుంచు శ్రీనివాస్, మాడుగుల అమర్, మెరుగు కుమారస్వామి, వంగ శ్రీనివాస్, బొల్లంపల్లి రంజిత్, అంబాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భీమదేవరపల్లి వైస్ ఎంపీపీ



**హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 30 (అక్షరం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ కు షాక్ తగిలింది. భీమదేవరపల్లి వైస్ ఎంపీపీ మాడుగుల ఎఱ్ఱా మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని ముల్కనూరులో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించాడు. వారితోపాటు బీఎస్పీ హుస్నాబాద్ నియోజవర్గ ఉపాధ్యక్షులు నడిగోటి నరేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

## హస్తం గూటికి బిఆర్ఎస్,బిజేపి నాయకులు...



**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 30/అక్షరం న్యూస్:** మండలంలోని మహమూద్ పట్నం,కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్,బిజెపి,సిపిఎం నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం నాడు చేరారు.ఈ నేపథ్యంలో మహమూద్ పట్నం నుండి బిఆర్ఎస్ నాయకులు రాజేంద్ర చారి,ఎలిజాల యాకన్న,పెరుమాండ్ల హనుమంతరావు,వర్ధమాన కిరణ్,భోగ శంకర్ అలాగే కొత్తూరు గ్రామం నుండి బిఆర్ఎస్ నాయకులు సారంపల్లి సంజీవరెడ్డి,దుగ్గి శివశంకర్,రాకేష్ మరియు బిజేపి నాయకులు బానోత్ కిషన్,రవి,బండారు ప్రభాకర్ తదితరులు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,డిసిసి జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుసుకుని పార్టీలో చేరారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నుంచి మానుకోట ఎంపీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ పోటీ చేస్తున్నాడని ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.మానుకోట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్,డిసిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి,బండారు వెంకన్న,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాబందుల కుట్రలు పసిగట్టాలే.. రక్తం పీల్చే జలగలపనిపెట్టాలే..



**కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్30(అక్షరం న్యూస్):**

పుట్ల కొద్ది గింజలు పండిస్తవ్
ప్లేట్ల నిండా మెతుకులైతే ఉండవ్
శ్రమ నీది శ్రమకు తగ్గ సిరి ఏది
కొండల పై బండలను కరిగిస్తవు
కూటి కోసం కోటి తిప్పలు పడ్తవ్
కష్టం నీది కష్టానికి తగ్గ ఫలితం ఎంత
బట్టిల్లో మట్టిని కాల్చి ఇటుకులు తీస్తవ్

అర్థాకలితో అలమటిస్తవ్ సెమట నీది సెమటకు తగ్గ పైకం ఏదిఖర్కానాల్లో కమిలి కుమిలి పోతవ్కుటుంబం కోసం నలిగి పోతవ్సత్తువ నీది సత్తువకు తగ్గ కొత్తలు ఎంతఈపు కాయలు గాసిన గాయాలతో బరువులు మోస్తవ్ బతుకు దెరువు కై బలాన్ని దార పోస్తవ్ కూలి కైకిలీ నీది అంతకు తగ్గ ప్రతిఫలం ఏది శ్రమ దోపిడీకి గురి నీవుప్రాణం తో చెలగాటం రోజుకన్నీటి గాథలు నీకుపస్తుల బాధలు రోజుకుటుంబ భాద్యతలు నీకుఅనారోగ్యం పాలు నీవుఆకలి కేకల తిప్పలు తప్పవు నీకుఅడుగులకు మడుగులు ఒత్తుతూ బతుకకు నీవుబలం ఉంది బలగం ఉందిఐనా బతుకులు ఎందుకు మారలేలోపం ఎక్కడో తెలుసుకోవాయేనీలో నాలో మాలో మీలోసంఘటిత చైతన్యం రావాలేహక్కుల సమరం చెయ్యాలే భావితరాల్లో మేడే స్ఫూర్తిని నింపాలేకార్మికులారా కర్షకులారా ఏకం గావాలేరాబందుల కుట్రలు పసిగట్టాలేరక్తం పీల్చే జలగల పనిపెట్టాలే.

అనపురం రమేశ్ గౌడ్ ఎంఏ

## కవులపై ఫాసిస్టు మూకల దాడి అమానుషం

**- ఉమ్మడి జిల్లా కరీంనగర్**
**- విప్లవ రచయితల సంఘం కన్వీనర్ బాలసాని రాజయ్య**



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** సమూహ ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన 'లౌకిక విలువలు - సాహిత్యం' అనే సదస్సులో చొరబడి ఫాసిస్టు మూక అల్లరి సృష్టించి ప్రముఖ కవులు డాక్టర్ పసునూరి రవీందర్, నరేష్కుమార్ సూఫీ, మెర్సీ మార్గరెట్ మీద దాడి చేసి గాయపర్చడాన్ని విప్లవ రచయితల సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా తీవ్రంగా ఖండిస్తున్నాది .దేశంలో లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని, రాజ్యాంగ స్ఫూర్తితో సాహిత్య సదస్సు జరుపుతుంటే, ఫాసిస్టు మూక దాడికి పాల్పడటం భావ ప్రకటనా స్వేచ్ఛ మీద దాడి చేయడమే అని సమూహ భావిస్తున్నది. ప్రగతిశీల ప్రజాస్వామిక ఉద్యమాలకు కేంద్రమైన వరంగల్ గడ్డమీద కవుల మీద దాడి ప్రజాస్వామ్యానికి పొంచి వున్న ప్రమాదాన్ని కవులు రచయితలు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు.

## పదవ తరగతి ఉత్తీర్ణత శాతం 97.5





**జనగామ జిల్లా/రఘునాథపల్లి, /( అక్షరం న్యూస్) ఏప్రిల్ 30:** మండలంలోని 20 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 487 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా, 475 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 97.5 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని కంచనపల్లి, గోవర్ధనగిరి, ఖాంజీపేట, కుర్చపల్లి, గబ్బెట, ఇబ్రహీంపూర్, మండేలగూడెం ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల కేంద్రంలోని సెయింట్ అల్ఫాన్సెస్ పాఠశాలకు చెందిన ఇ.నవీన, టి.కాత్రిన్ సాత్విక అనే ఇద్దరు విద్యార్థులు 10 జీపిఏ సాధించారు. మండలంలోని 20 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు గాను 9 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. కంచనపల్లి సక్రెడ్ హార్ట్ పాఠశాలకు చెందిన ఎల్,వెన్నెల 9.8 జీపిఏ, కేజీబివి పాఠశాలకు చెందిన అనూష, పల్లవి, అలాగే మోడల్ స్కూల్కు చెందిన ఎం.సాయిపణీంద్ర9.5 జిపిఏ సాధించారు

# పదవ తరగతి ఫలితాలలో విశ్వభారతి విద్యాసంస్థలు విజయ ఢంక





**జ్యోతి నగర్ ఏప్రిల్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి రామగుండం విశ్వభారతి, నవోదయ, సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులవడం తో విద్యాసంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ మంగళవారం వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సాత్విక్ చరణ్ 10 జిపిఏ సాధించడం జరిగినది. 9.8 జిపిఏ నలుగురు విద్యార్థులు, 9.7 జిపిఏ నలుగురు విద్యార్థులు, 9.5 జిపిఏ ఆరుగురు విద్యార్థులు, ఇంకా చాలామంది విద్యార్థులు 9.0 జిపిఏ కు పైగా చాలామంది విద్యార్థులు ఫలితాలు సాధించారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ పాఠశాల ప్రాంగణంలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ సార్ తో పాటు, హెడ్మాస్టర్ బందారపు తిరుపతి గౌడ్ గారు ప్రిన్సిపల్ బందారపు ప్రవీణ్ గౌడ్ ఇంకా ఇన్చార్జెస్, ఉపాధ్యాయులు ఈ అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు అందుతోన్న సంక్షేమ ఫలాలు



**- దేశవ్యాప్తంగా వికసిస్తున్న కమలం**
**- బిజెపి శ్రేణులకు అడుగడుగునా జననీరాజనం**
**- మండుటెండలోను రామగుండం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి విస్తృత ప్రచారం**

**జ్యోతి నగర్ ఏప్రిల్ 30 పెద్ద పల్లి జిల్లా అక్షరం న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాలలో విజయ పథాన దూసుకుపోతోందని రామగుండం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం రామగుండం నియోజకవర్గం పరిధిలోని అంతర్గాం మండల కేంద్రంతో పాటు, పాలకుర్తి బసంత నగర్ ప్రాంతాలలో కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు చేపట్టిన ర్యాలీకి, ఇంటింటి ప్రచారం చేశారు. మోడీ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గోమాస శ్రీనివాస్ ను ఎంపీ గా అఖండ మెజారిటీతో గెలిపించాలని రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఓటర్లను అభ్యర్థించారు. కార్మిక , కర్షక, యువత, మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రధాని మోడీ అందించిన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడ్డాయని సంధ్యారాణి వివరించారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ ప్రధానిగా పాలన కొనసాగాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించడం ద్వారా దేశాభివృద్ధికి మన వంతు పాత్ర పోషించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. షాపింగ్ కాంప్లెక్స్ లు వ్యాపార దుకాణాలలోని వర్తకులను కలసి బిజెపికి ఓటు వేయాలంటూ కోరారు. అలాగే ఇంటింటా ఓటర్లను కలిసి మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఓవైపు దేశాభివృద్ధి, మరో వైపు దేశభద్రత ఒక్క మోడీతోనే సాధ్యమని కందుల సంధ్యారాణి పేర్కొన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా బిజెపి శ్రేణులు చేపట్టిన ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ కార్యక్రమంలో అంతర్గా మరియు పాలకుర్తి మండలాల అధ్యక్షులు బాణాల స్వామి, మామిడాల శ్రీనివాస్ ,మాడ ప్రభాకర్ రెడ్డి,తమ్మనవేని మల్లేష్,బాలసాని సత్తయ్య గౌడ్,పాత దేవెందర్,తిరుపతి,కుడుక రాజయ్య, కడారి నర్సయ్య,మల్లేషం,కొమురయ్య,గండికోట కుమార్, రామన్న,చిన్నన్న, ఊర వెంకటేష్,పద్మ,కవిత,శంకరయ్య, రాజశేఖర్,గొర్రె శీను,సుదర్శన్,బోడకుంట మల్లేష్,వేల్పుల శ్రీధర్,దుర్గం రామకృష్ణ, ఫైడిపల్లి విజయ్,మార్త అజయ్,వెంకటేష్,సింగారం శ్రీకాంత్,రాజ గౌడ్,మహేష్,వేముల రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఆలోచన చేయాలే

**-అధికారం కోసం అబద్దాల హామీలిస్తుండ్లు కాంగ్రెస్‌ను ఒక్కసారి నమ్మి మోసపోయినం**
**-జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** అధికారం కోసం ఎన్ని అబద్దాల హామీలైన ప్రకటించేందుకు కాంగ్రెస్సోళ్లు సిద్దంగా ఉంటారని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మంగళవారం రామగిరి మండలం రామయ్యపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ ప్రదేశాల్లో ఆయన పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్సోళ్లకు పథకాలు గుర్తుకు వస్తాయని, ఎన్నికల తర్వాత పథకాల అమలుకు వాయిదాలు వేయడం అలవాటుగా మారిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు నేటి పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని,అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు చేస్తామని డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోయారని, నీళ్లు,కరెంటు లేక ఆగమయ్యారని ఆయన గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు, అమలుకు సాధ్యం కాని పథకాలను నమ్మి ఓటు వేస్తే ఆగమైపోక తప్పదన్నారు.

పేద ప్రజల సంక్షేమం కోసం పరితపించే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. ప్రజలు గొప్పగా ఆలోచన చేసి మంచి నిర్ణయం తీసుకోవాలని, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మండల బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్, నాయకులు మేదరవేణి కుమార్ యాదవ్, కాపురవేనా భాస్కర్, పుల్లెల కిరణ్, ఆసం తిరుపతి, రొడ్డ శ్రీనివాస్, దామెరా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు సన్మానం



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు మంగళవారం జీ.ఎం కార్యాలయము లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఆర్.జి-3 ఏ.పి.ఏ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ఇతర విభాగ అధిపతులు, అధికారుల తో కలిసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందుతున్న సివిల్ విభాగం జూనియర్ ఇంజినీర్ నల్ల రాజేశం, పర్సనల్ విభాగం డిప్యూటీ సూపరిటెండెంట్ కళ్యాణం సుధాకర్ లను సింగరేణి యాజమాన్యం తరుపున శాలువా తో ఘనంగా సన్మానించి, జ్ఞాపిక ను అందజేశారు. తదుపరి కార్మిక సంఘాల నాయకులు, సహచర ఉద్యోగులు కూడా సన్మానిచారు. అనంతరం జీ.ఎం ఎన్. సుధాకర రావు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు వారితో ఉన్నటువంటి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో రాజేశం మరియు సుధాకర్ లను సుమారుగా 35 సంవత్సరాల పాటు వివిధ హెూదాలలో, వివిధ గనులు,విభాగాల్లో విధేయతతో, అంకిత భావంతో పనిచేసి సహ ఉద్యోగుల అధికారుల మన్ననలు పొందారన్నారు. అంతే కాకుండా వారి వ్యక్తి గత జీవితం లో భాగంగా కుటుంబాన్ని చక్కగా తీర్చిదిద్ది పిల్లలను ఉన్నత స్థాయిలో నిలబెట్టారని అన్నారు. తదుపరి విరమణ పొందుతున్న ఉద్యోగులు సంస్థలో వారి అనుభవాలను తెలియజేస్తూ సింగరేణి సంస్థలో పనిచేయడం చాలా సంతోషాన్నించిందన్నారు. అంతే కాకుండా సంస్థ వల్లే వారి కుటుంబాలు సంతోషంగా ఉండటమే కాకుండా వారి పిల్లలను కూడా ఉన్నత స్థాయిలో స్థిర పడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ పి.ఎలీషా, ఎస్ వో టు జీ.ఎం లు జీ.రఘుపతి, బి.సత్య నారాయణ, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, డి జీ ఎం ఐఈడి కే.చంద్రశేఖర్ పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పీ.రాజా రెడ్డి తో పాటు ఇతర గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# దూకుడు పెంచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే

**- జోరుగా గ్రామ గ్రామాల్లో ప్రచారం**



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం కనగర్తి, కాపులపల్లి,రాగినేడు, కుర్మపల్లి, బ్రాహ్మణపల్లి, బొంపల్లి, మేరపల్లి గ్రామాలల్లో మంగళవారం రోజున ఉదయం ఉపాధి హామీ కూలీలకు, గ్రామ ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను మే 13వ తేదిన జరిగే పార్లమెంటు ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ, వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తాం. ఉపాధి హామీ వారి రోజువారి కూలీ 400కు పెంచుతాం. స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తాం. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శ్రీమతి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 5 న్యాయ గ్యారంటీలను ప్రజలకు వివరించడం జరిగింది. బీజేపీ,నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆనాడు 0 అకౌంట్ జన్ ధన్ ఖాతా ద్వారా సంవత్సరానికి 15 లక్షలు వేస్తామని చెప్పారు 15 పైసలు కూడా వేయలేదు, ఉన్న గ్యాస్ సబ్సిడీ లేకుండా చేశారు.బీజేపీ, మోదీ ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగలు ఇస్తామన్నారు కనీసం 2 లక్షల ఉద్యోగలు కూడా ఇవ్వలేదు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి 30 లక్షల ఉద్యోగలు అమలు చేయడం జరుగుతుంది.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను తూచా తప్పకుండా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేయడం జరుగుతుంది.పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీమెజారిటీతో గెలిపిస్తే ఇద్దరం కలిసి పెద్దపల్లి నియోజకవర్గన్ని అభివృద్ధి బాటలో తీసుకుపోతాం అని తెలిపారు.మే 13 వ తేదిన జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో మన కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి మన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జెడ్పీటిసి బండారి రామూర్తి, మాజీ ఎంపీపీ సందనవేణి రాజేందర్ యాదవ్, మండల సత్యనారాయణ రెడ్డి, ఎడెల్లి శంకర్, కట్కూరి సుధాకర్ రెడ్డి , చింతపండు సంపత్, గుమ్మడి విజయ్, సూత్రపు పరమేశ్ , పూదరి మహేందర్, గంగుల వెంకటేష్, ఎనగందుల ప్రదీప్, వీరేశం, లక్ష్మణ్, జడల రాజు, గుర్రాల రాజు, శ్రీనివాస్, ఈర్ల పోచాల, బండారి సునీల్, నల్లపు తిరుపతి, చొక్కయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ కేవలం ఉద్యోగ వృతికే కానీ తన వక్తిత్వానికి కాదు

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** మున్సిపల్ కార్యాలయంలో గత 33 సంవత్సరాలుగా సేవలు అందించిన ప్రజారోగ్య పారిశుద్ధ కార్మికుడు కలువల సాయిలు మరియు ఎలక్ట్రిషన్ చింతనిప్పుల రాంచంద్రం ఉద్యోగ విరమణ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన సేవలే ఉద్యోగ అనంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయని అన్నారు మున్సిపల్ విభాగంలో సుదీర్ఘంగా విధులు నిర్వహించి పెద్దపల్లి పట్టణ ప్రజల అందరి మన్ననలు పొందగలిగారని వారి ద్వారా మేము కూడా ఎంతో నేర్చుకోవాల్సింది ఉందని మున్సిపల్ కార్మికులు ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండి వారి ఆరోగ్య బాధ్యతలు నిర్వహిస్తారని కరోనా కాలంలో కూడా కుటుంబాలను పక్కనపెట్టి ఎంతో సేవ చేశారని వారి సేవలు మరువలేనివని అన్నారు ఉద్యోగ విరమణ చేస్తున్న కలువల సాయిల్ మరియు సిహెచ్ రామచంద్రం శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు వారి కుటుంబ సభ్యులతో పిల్లపాపలతో వారి శేష జీవితం గడపాలని అన్నారు అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ కలువల సాయిలు మరియు సిహెచ్ రామచంద్రం ఉద్యోగ సమయంలో వర్షాకాలంలో వరదలు మరియు ఈదురుగాలులు వచ్చినప్పుడు రాత్రి పగలు అని తేడాలేకుండా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు వారు పట్టణ ప్రజలకు సేవలు అందించారని వారు అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారు అని వారు మున్సిపల్ కార్యాలయనికి పట్టణ ప్రజాలకు చేసిన సేవలు మరువలేనివి అని వారికి ఇక ముందు మా మున్సిపల్ తరుపున ఎలాంటి సహాయం వచ్చిన తప్పకుండ ముందు ఉంటామని వారి సలహాలు కూడ మాకు అవసరం ఉంటాయని వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తు వారు కుటుంబ సభ్యులతో ఆనంద జీవితం గడపాలని అన్నారు ఈకార్యక్రమంలో ఏఈ సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి తిరుపతమ్మ మరియు మున్సిపల్ ఆఫీసు సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బంది సాయిలు రాంచంద్రం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ బొర్రా వెంకటేశ్వర్లు ఘన నివాళి...



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 30 (అక్షరంన్యూస్):** వైరా గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొర్రా వెంకటేశ్వర్లు 3వ వర్ధంతి సందర్భంగా స్థానిక వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి.వక్తలు మాట్లాడుతూ

వైరా ప్రాంత అభివృద్ధి కి నిరంతరం శ్రమించి, సామాజిక సేవా పరుడుగా ముఖ్యంగా చదువుకునే విద్యార్థుల కు ఎంతో సేవ చేసిన వ్యక్తిగా ప్రజల హృదయాలలో చిరస్మరనీయుడు గా ముద్ర వేసుకున్నారని ఆయన ఆశయాలకు అనుగుణంగా ఇప్పటి యువత నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దార్నా రాజశేఖర్,పొదిల హరినాథ్, ఫణితి సైదులు, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఎన్ ఎస్ యుఐ వైరా నియోజకవర్గ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ బోళ్ల గంగారావు, మచ్చా రామారావు, సయ్యద్ అన్వర్,రెచర్ల సత్యం, జాలది రామకృష్ణ,పల్లపు కొండలు పోల శ్రీను,కొనకంచి మోషే,సూర్యదేవర శ్రీధర్,పమ్మి అశోక్, నాళ్ళ రమేష్,దార్ల శేఖర్, ఊరుకొండ శ్రీను, కరిసే తిరుమల రావు, షేక్ అన్సర్,మోదుగు లక్ష్మయ్య, బొర్రా గోవిందరావు,కన్నెగంటి హుస్సేన్, లక్ష్మీబాయి పువ్వాళ్ళ రాము, పర్స రవి, సంగెపు వెంకన్న, తోటపల్లి కృష్ణ,బండారు తిరుపతి రావు ప్రసన్న కుమార్, ఎస్ కె జానీ, కొమరనేని కిరణ్, బుడిగి వెంకన్న, హనుమా, దీరావత్ వెంకటేశ్వర్లు,బీక్య, గోగులోత్ సాయి, మోర్ శ్రీకాంత్, నల్లగట్ల బాబు నల్లగట్ల తిరుపతి రావు,ఎదునూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**- ఉపాధి హామీ కూలీలతో మాజీ ఎమ్మెల్యే దాసరి**
**- పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఏనాడు కరెంటు పోలేదు**
**- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కరెంట్ కష్టాలు మొదలయ్యాయి**
**- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**- మాజీ ఎమ్మెల్యే దాసరి**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపు మాటలు నమ్మి ప్రజలు ఓటు వేస్తే 100 రోజుల్లోనే పాత పరిస్థితులు తిరగబడ్డాయని ఎక్కడ చూసిన కరువు తాండవిస్తుందని తాగునీటికి కటకట ఏర్పడి లక్షల ఎకరాలు ఎండిపోయాయి అన్నదాతలు ఆత్మహత్య చేసుకుంటారని వీటన్నిటికీ కారణమైన కాంగ్రెస్ పార్టీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి అన్నారు .మండలంలోని కూనారం, మంగపేట ,వెన్నంపల్లి గ్రామాలలో పెద్దపల్లి బీఆర్ఎస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఉపాధి హామీ కూలీల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు. అనంతరం కూలిలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గమాట్లాడుతూ మూడు నెలలకే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్నదన్నారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో మాత్రం విఫలమయ్యారన్నారు.ఆరు గ్యారెంటీలను అమలు చేయని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతారని విమర్శించారు.మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో గ్రామాలకు వస్తున్న కాంగ్రెస్ నాయకులను 6 గ్యారెంటీ అమలపై నిలదీయాలని అన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడు కరెంట్ పోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కరెంటు కష్టాలు మొదలయ్యాయని ఆరోపించారు. పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్,ఎంపీటీసీలు కొల్లూరి రమాదేవి - రాయమల్లు, జెట్టి దేవయ్య, నాయకులు నిదానపురం దేవయ్య, కొట్టె రవి , కొట్టే సమ్మయ్య, నరేంద్ల సదానందం,మాజీ సర్పంచ్ లు బుర్ర సదానందం,బొట్కు రవి, నాయకులు ముస్కు రవి, కుంభం రాజు, బుర్ర తిరుపతి, కానుగంటి శేఖర్,కారంగల రమేష్, కారుకూరి సత్యనారాయణ, మేడుదుల రాజకుమార్ నాగభూషణం,తొట్ల శ్రీనువాస్, ములకుంట్ల రమేష్,మహేష్, జనార్దన్, కాంపెల్లి సతీష్, బీ ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో శ్రీ వివేకవర్ధిని హవా...




**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 30/అక్షరం న్యూస్:** మంగళవారం నాడు వెలువడిన 10వ తరగతి ఫలితాలలో మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు మహబూబాబాద్ జిల్లాలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాఠశాలకు చెందిన శ్రీ వేదవ్యాస శ్రీకర్, కంది శివకుమార్,కాసు యామినిలు 10 జీపీఏ సాధించినట్లు ఆయన తెలిపారు.అదే విధంగా 9.8 ఐదుగురు విద్యార్థులు,9.7 ఎనిమిది మంది విద్యార్థులు,9.5 ఆరుగురు విద్యార్థులు సాధించడం కాక 9 పైగా 33 మంది విద్యార్థులు జిపిఎ పొందినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్ చిర్రా నరేష్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎస్ఎస్ సి ఫలితాల్లో గాయత్రి విద్యార్థుల 100% ఉత్తీర్ణత



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** మార్చిలో జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితాలను మంగళవారం విడుదల చేసింది ప్రకటించిన ఎస్ఎస్ సి ఫలితాల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన గడ్డం అభిరామ్ 9.8 జిపిఎ బాలుసాని సాక్షిత 9.7 జిపిఎ మరియు పోలోజు వర్షిని 9.0 జిపిఎ సాధించడంతో పాటు 100% ఉత్తీర్ణత సాధించినట్లు గాయత్రి విద్యాసంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇక ముందు చదివే కోర్సులలో కూడా కేవలం మార్కులపై దృష్టి పెట్టకుండా జ్ఞానము నైపుణ్యము సాధించేలా బాగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని కోరుతూ ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను గత 11 సంవత్సరాలుగా 100% ఉత్తీర్ణత సాధించడంలో కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ లింగేశ్వర్ రిజ్వాన్ నవీన్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం జోరుగా ప్రచారం

**- ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించిన కాంగ్రెస్ నాయకులు**
**- ఉపాధి హామీ పనులు కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి జోరు మీదున్న కాంగ్రెస్ సార్వత్రిక ఎన్నికల్లోనూ సత్తా చాటాలని గట్టిగా కృషి చేస్తుంది కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున ఉపాధి హామి కూలీల వద్ద ఎమ్మెల్యే విజయరమణరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించి ఓటర్లను ఆకట్టుకుంటూ పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను చేతి గుర్తు పై ఓటు వేసి అఖండమైన భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే ఉపాధి హామీ పథకం అమల్లోకి తెచ్చింది సోనియా గాంధీయేనని, పేదల ఆకలి తీర్చేందుకు సోనియా ఈ పథకాన్ని తీసుకువచ్చారని తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నప్పుడు వలసలు నివారించేందుకు సొంత గ్రామాల పనులు కల్పించాలనే సంకల్పంతో జాతీయ ఉపాధి హామీ పనులను కల్పించిందని తెలియజేస్తూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఎంపీగా గెలిపించి పార్లమెంటుకి పంపాలని అభ్యసించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు అల్లంల దేవేందర్ ,పులి ఇంద్రకరణ్ రెడ్డి ,తుల మనోహర్ రావు ,రానవేణ శ్రీనివాస్ ,సొన్నాయిటెంకం శివరామకృష్ణ ,రానవేణ క్రాంతి ,రాణవేన జంపి , బందెల శ్రీనివాస్, కారుపాకల రమేష్ , మెరీటం రాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల హవా...



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో ఈరోజు విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో పెద్దపల్లి మండలం లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పెద్దపల్లి పట్టణం లోని జిల్లా ఫరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని డి. అద్వైత 10 జీపిఏ సాధించడం విశేషం కాగా, బ్రాహ్మణ పల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఓ. రేఖ 9.8 జీపిఏ, అప్పన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని బి. శృతి, నిట్టూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎస్. సంజయ్ కుమార్ లు 9.7 జీపిఏ తో సత్తా చాటారు. పెద్దపల్లి మండలం లోని 15 ఉన్నత పాఠశాలల నుండి 434 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందులోనుండి 400 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించ గలిగారు. మండలం లో 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు గాను తురుకల మద్దికుంట, రాగినేడు, బ్రాహ్మణ పల్లి, కొత్తపల్లి, మారేడుగొండ జిల్లా ఫరిషత్ పాఠశాలలు మరియు పెద్దపల్లి గవర్నమెంట్ హైస్కూల్ లు 100% ఉత్తీర్ణత సాధించాయి. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులను పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేందర్ కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సీఆర్పీలు అభినందించారు.

## ఎమ్మెల్యేను కలిసిన రేషన్ డీలర్ల సంఘం నాయకులు

**పెద్దపల్లి టౌన్ న్ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** పెద్దపెల్లి మండల రేషన్ డీలర్ల ఎన్నికలలో ఎన్నికల అధికారులుగా జిల్లా అధ్యక్షులు బండారి వెంకటేశం ప్రధాన కార్యదర్శి మద్దెల నరసయ్య మరియు పెరిక లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో మండల అధ్యక్షులుగా ఎలా పోతారం శంకర్ ప్రధాన కార్యదర్శి గాండ్ల రవిగౌరవ అధ్యక్షులుగా భూషణ వేణిసురేష్ గౌడ్ మరియు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా ఈరోజు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుని కలిసి శాలువాతో సత్కరించి బొకేను అందించారు. రాబోవు రోజుల్లో రేషన్ డీలర్లకు అండగా ఉండాలని వారు కోరగా, సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు అడిచర్ల రమేష్ గుజ్జుల రవీందర్ పద్మ కమలేష్ సంతు పలువురు పాల్గొన్నారు



## మేడే ను జయప్రదం చేయండి

**- బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు పిలుపు**



**మెదక్, బ్యూరో, హత్నూర,ఏప్రిల్,30( అక్షరం న్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే 138 వ మేడే ఉత్సవాలు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం బిజెపి 44 లేబర్ కోడ్ లను 4 చట్టాలుగా మార్చి కార్మికుల నడ్డి విడిచి న బిజెపి కేంద్ర ప్రభుత్వం సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ధ్వజమెత్తారు మే 1న ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్ లో కేటీఆర్ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి జిల్లా నుండి కార్మికులు బిఆర్ టి యు నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సునీతమ్మ సమస్త మండల ఉపాధ్యక్షులు ఎండి సాబే ర్ ఆర్గనైజర్ సెక్రెటరీ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు మద్దతుగా ప్రచారం...



**మెదక్, బ్యూరో, హత్నూర,ఏప్రిల్,30( అక్షరం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నాగుల్ దేవ్ పల్లి సికింద్ర పూర్ సికింద్ర పూర్ తాండ మంగాపూర్ కాసాల రెడ్డి ఖానాపూర్ బోరపట్ల వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పథకాల పై అవగాహన తెలుపుతూ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు కు భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ రాష్ట్ర నాయకులు ఎం ఏ అకీమ్ మండల సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి సత్యం వెంకటేశం గుప్తా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో టాపర్ గా నిలిచిన జర్నలిస్టు కుమార్తె వైష్ణవి

**- విజేతగా నిలిచిన వైష్ణవి కి అభినందనలు వెల్లువ.**




**శేరిలింగంపల్లి ఏప్రిల్ 30 అక్షరం ప్రతినిధి :** కలలు కనడం సహజం ఫలాలు పొందడం విజేతల రహస్యం ఆశయాల సాధనకు కృషిచేయటం కర్తవ్యమైతే, సక్రమ ఆలోచనలే విజయ తీరాలకు సోపానం అలాంటి విజయాన్నే కైవసం చేసుకుంది. చిన్నారి వైష్ణవి ఓ సామాన్య జర్నలిస్టు కూతురుగా అరకొర వసతులున్నా ఏమాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోకుండా వాటిని సద్వినియోగం చేసుకుంటూ సంకల్పంబలౌతో చిన్నారి వైష్ణవి పదవ తరగతి పరీక్షలల్లో అసామాన్యరీతిలో 9.8 శాతం మార్కులు సాధించి చదువులమ్మ ఒడిలో విద్యా కుసుమంగా విరభూసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పాపిరెడ్డి కాలనీలో నివాసముంటున్న పాత్రికేయులు నాసారం ఎల్లేశ్ కుమార్తె ఎన్.వి. వైష్ణవి వెలిమెలలోని తెలంగాణ మోడల్ స్కూల్ నుంచి10వ తరగతి పరీక్షలు వ్రాసి నేడు విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 9.8 మార్కులు సాధించిన వైష్ణవి స్కూల్ టాపర్ గా నిలిచింది. తెలంగాణ మోడల్ స్కూల్ లో 10వ తరగతి పరీక్షలు వ్రాసి టాపర్ గా నిలిచిన చిన్నారి వైష్ణవి ని పాఠశాల అధ్యాపక బృందం తో పాటు శేరిలింగంపల్లి జర్నలిస్టులు కూడా అభినందించారు. పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బద్దం మల్లా రెడ్డి, కృష్ణ గౌడ్ వెలిమెల దాతృవులు ద్వారా సన్మానం. జీపీఏ 9.8 సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1000 నగదు బహుమతి జీపీఏ 9.7 సాధించిన విద్యార్థులకు రూ.1000 నగదు బహుమతి అందజేశారు. మా విద్యార్థులకు సంస్థకు వారి సంజ్ఞ మద్దతు కోసం నేను పరోపకారి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు.

## మొదటి మాసంలోనే ఎన్టిపిసిలో 80 శాతం పిఎల్ఎఫ్‌తో విద్యుత్ ఉత్పత్తి

**జ్యోతి నగర్ ఏప్రిల్ 30 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** రామగుండం ఎన్టిపిసి 2024 -25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మొదటి మాసంలో 80.10 శాతం పిఎల్ఎఫ్ తో విద్యుత్ ఉత్పత్తి జరిగినట్లు తెలిసింది. దక్షిణాది ఎన్ టి పి సి 200 మెగావాట్ల మూడు విద్యుత్ యూనిట్లు, 500 మెగావాట్ల నాలుగు విద్యుత్ యూనిట్ల నుండి ఏప్రిల్ ఒకటి నుండి 29 వ తేదీ అర్ధరాత్రి వరకు1449, 574 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగినట్లు సమాచారం.80.10 ప్లాంట్ లోడ్ ఫ్యాక్ట్ (పి ఎల్ ఎఫ్) విద్యుత్ ఉత్పత్తి జరిగింది. ఏప్రిల్ మాసంలో ఎన్టిపిసి నుండి విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరాటకంగా రోజుకు 2600 మెగావాట్ల ఉత్పత్తి జరుపుతూ దక్షిణాది రాష్ట్రాలకు పంపిణీ చేశారు వీటితోపాటు 10 మెగావాట్ల గ్రౌండ్ సోలార్ యూనిట్,100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ యూనిట్ తో పాటు తెలంగాణ ప్రాజెక్టుకు చెందిన 1600 మెగావాట్ల స్థాయి గల రెండు యూనిట్ల నుండి విద్యుత్ ఉత్పత్తి కొనసాగింది, ఎన్ టి పి సి కి చెందిన విద్యుత్ యూనిట్ల కు బొగ్గు, నీరు సరిపడు నిలువలు ఉన్నాయని ఎన్టిపిసి అధికార వర్గాలు వివరించాయి .

## మే 6న గోదావరిఖని స్టేడియంలో బిజెపి ఎన్నికల బహిరంగ సభ...

**- బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డ హాజరు**



**జ్యోతి నగర్ ఏప్రిల్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** బిజెపి పార్లమెంట్ ఎన్నికల తొలి బహిరంగ సభ మే 6న గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్నారు. ఈ సభకు బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరవుతున్నారు. కాగా మంగళవారం బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పెద్దపల్లి పార్లమెంటు ప్రబారి నరేందర్ రెడ్డి కోఆర్డినేటర్ సుహాసిని రెడ్డి పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు సునీల్ రెడ్డి రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి బహిరంగ సభ కోసం స్థలాలు పరిశీలించారు. ఎన్టిపిసి టౌన్షిప్ లోని స్టేడియం గోదావరిఖని జూనియర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ అనంతరం గోదావరిఖని సింగరేణి స్టేడియం పరిశీలించారు. చివరికి గోదావరిఖని సింగరేణి స్టేడియంలో మధ్యాహ్నం బహిరంగ సభ నిర్వహించడానికి నిర్ణయించారు. ఇందుకోసం బిజెపి నాయకులు ఏర్పాట్లు నిమగ్నమయ్యారు

# తూప్రాన్‌లో సెల్ భే షోరూమ్ ప్రారంభం

**- దేశ ప్రజలకు సర్వీసులు సేవలు అందించడమే మా ప్రధాన లక్ష్యం.**
**- హాజరైన ప్రముఖులు ప్రజాప్రతినిధులు**
**- ప్రారంభ ఆఫర్ లో 50 వేల స్మార్ట్ టివి కొనుగోలు చేసిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అఫ్సర్ భాయ్, బుడ్డ భాగ్యరాజు.**




**మెదక్ బ్యూరో/తూప్రాన్/ఏప్రిల్ 30(అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ వ్యాపార రంగంలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవాలతో దినదిన అభివృద్ధి చెందుతుంది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో మల్టీబ్రాండ్ రిటైల్ చైన్ సెల్‌బే, యజమాన్యం చేతుల మీదుగా మంగళవారం ఉదయం తూప్రాన్ పట్టణంలోనీ నర్సాపూర్ చౌరస్తా సమీపంలో దేశ గ్రామ ప్రజలకు సాధ్యమైనంతవరకు తమ సర్వీస్ సేవలను అందించాలని ఉద్దేశంతో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే త్రీ టైర్స్ లోకల్ సిటీ మున్సిపాలిటీలో ప్రారంభించేందుకు సిద్ధమయ్యామని ఈ సందర్భంగా మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో తన కొత్త షోరూమ్‌ను కస్టమర్ల కోరిక మేరకు ఘనంగా హట్టహాసంగా ప్రారంభించింది. మొదటి రోజు ప్రారంభ ఆఫర్ లో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అఫ్సర్ భాయ్, బుడ్డ భాగ్యరాజు లు కలిసి 50 వేల రూపాయలు చెల్లించి స్మార్ట్ టివి కొనుగోలు చేసి భోని కొట్టారు. మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో ఇంత పెద్దఎత్తున అద్భుతమైన సెల్‌బే షోరూమ్‌ను ప్రారంభించేందుకు గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు సెల్‌బే మేనేజ్‌మెంట్‌ను సర్వత్ర అభినందించారు. ఈ సందర్భంగా సెల్ బే యాజమాన్యం మీడియాతో మాట్లాడుతూ తూప్రాన్ ప్రజలకు సకల సౌకర్యాలతో కూడిన సెల్‌బే షోరూమ్‌ను ఏర్పాటు చేయడం గొప్ప సువర్ణఅవకాశం అని అన్నారు. ఇది మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, స్పేర్ పార్ట్స్, ఉపకరణాలు, స్మార్ట్ వాచ్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు మరియు వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల యొక్క అన్ని అవసరాలను తీరుస్తుందనీ తెలిపారు. గజ్వేల్ నియెజకవర్గం తూప్రాన్ మరియు పరిసర గ్రామాల ప్రజలందరూ సెల్‌బే షోరూమ్‌ని సందర్శించి వారికి ఇష్టమైన మొబైల్ హ్యాండ్‌సెట్ స్మార్ట్ టీవీ లేదా ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేయాలని మరియు ప్రారంభ ఆఫర్‌లను పొందాలని వారు కోరారు. బ్రాండెడ్ నెక్ బ్రాండ్, కేవలం రూ. 99/- మొదటి మూడు వేలు కస్టమర్లకు, ఆండ్రాయిడ్ టీవీ ప్రారంభ ధర కేవలం రూ. 7999/-, కొన్ని ప్రత్యేక బ్రాండెడ్ టీవీ లతో సౌండ్ బార్ విత్ ఉఫర్ ఉచితంగా లభిస్తుందన్నారు. అలాగే కేవలం రూ. 5999/- కి ఆండ్రాయిడ్ హ్యాండ్‌సెట్ లభిస్తుందన్నారు. మరియు ప్రతి ఒక్కరి డ్రీమ్ ఐ ఫోన్ నెలవారీ ఈ ఎం ఐ లో కేవలం రూ. 2705/- కె పొందవచ్చు అన్నారు. ప్రతి స్మార్ట్ ఫోన్ కొనుగోలు పై ఒక ఖచ్చితమైన బహుమతి, అదే విధంగా రూ.15000/ పై స్మార్ట్ ఫోన్ కొనుగోలు పైన రు.2499/- విలువగల బ్రాండెడ్ ఇయర్ బడ్స్ ఉచితంగా లభిస్తాయని చెప్పారు. అనంతరం సెల్‌బే సంస్థ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ సోమ నాగరాజు, సేల్ బే యాజమాన్యం సుహాస్ నల్ల చెరువు మాట్లాడుతూ అత్యుత్తమ ఉత్పత్తులు మరియు సేవలను అందించడం ద్వారా తమ గౌరవనీయమైన వినియోగదారులకు అత్యుత్తమ షాపింగ్ అనుభవాన్ని అందించడంలో సెల్‌బే ఎల్లప్పుడూ మొదటి స్థానంలో నిలుస్తుందని చెప్పారు. ఇది తన వినియోగదారులకు అమ్మకాల తర్వాత ఉత్తమ సేవలను కూడా అందిస్తుంది. అర్హతగల కస్టమర్లు మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు మొదలైన వాటిని కొనుగోలు చేయడానికి ఫైనాన్స్ ఆప్షన్‌లను పొందవచ్చని ఆయన చెప్పారు. కంపెనీ తన సేవలను దక్షిణ భారతదేశంలోని మూల మూలకు అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని, అందుకే 3 టైర్ నగరాల్లోకి ప్రవేశించడం ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా తూప్రాన్ అటువంటి చౌరవలో ఒకటి సెల్‌బే షోరూమ్ ప్రారంభించామని అన్నారు. క్షియోమి, రియల్మి, సాంసంగ్, వివో, ఒప్పో, వన్ ప్లస్, పోకో, అప్పిల్, మొదలైన అనేక రకాల మొబైల్ మరియు స్మార్ట్ టీవీ బ్రాండ్‌లకు సెల్‌బే వన్ స్టాఫ్ హబ్ అని తెలిపారు. అనంతరం సెల్ బే యజమాన్యం సుహాస్ నల్లచెరు,వివో జనరల్ మేనేజర్ శ్రీ అతీష్ భార్గవ్ మాట్లాడుతూ తన కస్టమర్‌లను చేరుకోవడంలో సెల్‌బే పాత్ర గురించి మరియు ఎప్పటికప్పుడు మెరుగైన రీతిలో సేవలను విస్తరించడం గురించి వివరించారు. ఈ ప్రక్రియలో భాగంగా, తూప్రాన్ పట్టణంలో సొగసైన వాతావరణంతో ప్రారంభించబడిందనీతెలిపారు. సెల్‌బేలో మొబైల్ ఇన్సూరెన్స్ కూడా అందుబాటులో ఉందని, అన్ని ఉత్పత్తులు నిజాయితీ ధరలకే లభిస్తాయని గర్వంగా చెప్పారు. మొబైల్ హ్యాండ్‌సెట్‌లు, స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఉపకరణాలు మరియు అందుబాటులో ఉన్న ఉత్తమ ప్రారంభ ఆఫర్‌లను కొనుగోలు చేయడానికి వినియోగదారులందరూ కొత్త షోరూమ్‌ను సందర్శించాలని ఆయన అభ్యర్థించారు. సెల్‌బే ఎల్లప్పుడూ కస్టమర్ సర్వీస్ కు ప్రాధాన్యత ఇస్తుందని, అందుకే తమ స్టోర్ పరిసరాల్లో ఉచిత హెూమ్ డెలివరీ సౌకర్యం ఉందని చెప్పారు. అనంతరం సెల్‌బే మార్కెటింగ్ డైరెక్టర్ సుదీప్ నల్లచెరు మాట్లాడుతూ కస్టమర్ కొనుగోలు విధానం కొత్త పోకడలను అనుసరిస్తుందని వారికీ అనుగుణంగా తమ మార్కెటింగ్ స్ట్రాటజీ మలుచుకుంటున్నామని చెప్పారు. అందులో భాగంగా సోషల్ మీడియా, డిజిటల్ మార్కెటింగ్ పద్ధతులు అనుసరిస్తున్నామని చెప్పారు . కార్యక్రమం లో వివో జనరల్ మేనేజర్ శ్రీ అతీష్ భార్గవ్ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ క్షియోమి హెడ్ అన్వార్, ఫైనాన్స్ సంస్థ అధికారులు, సెల్ బే మీడియా పిఆర్ఓ గోపి , టీమ్ సభ్యులు, బ్రాండ్స్ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రాజప్రతినిదులు, గ్రామస్తులు కస్టమర్‌లు గ్రాండ్ ప్రారంభోత్సవలో పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే విజయం తథ్యం

**ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 30/ అక్షరం న్యూస్:** జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా పనిచేసే బలరాం నాయక్ ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.తెల్లం వెంకటరావు,పొదెం వీరయ్యలు కార్యకర్తలతో కలిసి కరపత్రాలను పంచి ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు.అనంతరం కార్యకర్తల సమా వేశంలో పాల్గొని ఇరువురు ప్రసంగించారు.దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీస్తుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి జరుగుతున్న ఎన్నికలు ప్రతిష్టాత్మకమని బలరాం నాయక్ ను గెలిపించుటకు సమన్వ యంతో ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని కోరారు.కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తే గెలుపు తథ్యమని అన్నారు.ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుని పనిచేయాలని సూచించారు.పార్ల మెంట్ ఎన్నికల తర్వాత రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సంసిద్ధులై ఉండాలని అన్నారు.కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వీరయ్య,తెల్లం వెంకటరావులు భరోసా కల్పించారు.కష్టపడ్డ ప్రతి ఒక్కరికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని అభ యమిచ్చారు.ఈ



సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త నున్న రామకృష్ణ, నియోజకవర్గ సమన్వయకర్త నల్లపు దుర్గా ప్రసాద్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్,జడ్పిటిసి పాయం రమణ,పిఎసిఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు,సీనియర్ నాయకులు బాలసాని శ్రీను,చిడెం సాంబశివరావు,మన్యం సునీల్,ఎడ్ల క్రాంతి,ప్రజా ప్రతినిధులు,నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక పోరాటాన్ని కులమత తత్వాలకు వ్యతిరేకంగా జరపాలి

**- ఏఐ ఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశం**

**వరంగల్ జిల్లా/ ఖానపురం మండలం/ ఏప్రిల్ 30 అక్షరం న్యూస్:** మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో ధత్తసాయి,శ్రీభాలజీ రైస్ మిల్ హమాలీ కార్మికులు ఈ రోజు టి ఆర్ ఎస్ కె వి కి రాజీనామా చేసి ఏఐఎఫ్టియు లో చేరిన సందర్భంగా జరిగిన సమావేశానికి సంఘం పెద్దమనుషులు ముస్కు యాకాంబ్రం,అల్వాల ఐలయ్య అధ్యక్షత వహించగా ఏ ఎఫ్ టి యు ఏ ఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలలో అనేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నది.అందులో భాగంగానే అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కొడులను తీసుకువచ్చి,కార్మిక హక్కులను హరించ్చివేసింది.సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలకు భారత కార్మిక వర్గ శ్రమను కారు చౌకగా కట్టబెడుతున్నది.కార్మికులు అనేక మంది త్యాగాలతో సాధించుకున్న హక్కులను బడాబాబులక్కుతాకట్టు పెట్టింది.8 గంటల పని దినాన్ని రద్దు చేసి పని గంటలు పెంచుతున్నది. రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతుల భూములను కార్పొరేట్లకు కాట్టబెడుతున్నది.ఆదివాసులను అడవులనుండ్డి వెళ్లగొట్టి



అక్కడ దొరికే ఖనిజ సంపదను పెట్టుబడి దారులకు కట్టబెడుతున్నది. దళితుల పైన స్త్రీల పైన నిత్యం దాడులకు పాల్పడుతున్నది.ప్రజల మధ్య కుల మతాలను రెచ్చగొడుతూ ఘర్షణలు సృష్టిస్తూ బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుంది. మే 1 న జరిగే ప్రపంచ కార్మిక పోరాట దినాన్ని కుల మత తత్వాలకు వ్యతిరేకంగా జరుపాలని కార్మికవర్గానికి తెలియ చేయటం జరిగింది.

# మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యం క్రీడలు ఎంత అవసరం





**-జి.ఎం ఎన్. సుధాకర రావు**
**-వేసవికాల ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 30 అక్షరం న్యూస్ :** వేసవికాల ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని జి. ఎం. ఆర్.జీ-3 ఏ.పి.ఏ శ్రీ ఎన్. సుధాకర రావు అన్నారు. ఆర్.జీ-3 ఏ.పి.ఏ. ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను స్థానిక రాణి రుద్రమదేవి క్రీడాప్రాంగణం నందు 18 సంవత్సరాల లోపు ఉన్న సింగరేణి ఉద్యోగుల పిల్లల కొరకు ఏర్పాటు చేసిన వేసవికాల ఉచిత క్రీడా శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆర్.జీ -3 ఏ.పి.ఏ. ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో పిల్లల శారీరక దారుఢ్యం తో పాటు మానసిక అభివృద్ధి కి దోహదపడేల ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించడం జరిగినదని, ఇందులో ఫుట్ బాల్, వాలీబాల్, ఆర్చరీ(విలువిద్య), హాకీ క్రీడలలో 25 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగు తుందని ఈ సదుపాయాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని , ఈ క్రీడా మైదానంలో ఉన్న సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని, శిక్షణ ల కొరకు నియమించిన శిక్షకులు క్రమం తప్పకుండా శిక్షణ ఇవ్వాలని, వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని, ఓ.ఆర్. ఎస్ ప్యాకేట్స్, త్రాగునీటి ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో తో పాటు ఎస్ వో టూ జీ ఎం జి. రఘుపతి, ఏ ఐ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి. రెడ్డి, ఐ ఎన్ టి యు సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, సీనియర్ క్రీడా కారులు కే.వెంకట నరసింహా రెడ్డి, జువ్వజీ అంజి, కె.ఎల్.వి ప్రసాద్, బి.వెంకటేశ్వర్లు, శిక్షకులు ముఖేష్ కుమార్, అగ్గి నాగరాజు,రవి తో పాటు ఇతర అధికారులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.